ఆల్ ఇండియా డాన్స్ పోటీల్లో పుణ్యకీర్తి ప్రతిభ




# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 176 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 07- 11 - 2024 వెల–2






# చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ..

ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఆమోదం

పిఠాపురం హెడ్ క్వార్టర్ గా పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ

జ్యుడీషియల్ అధికారుల రిటైర్మెంట్ వయసు 61కి పెంపు

## కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయాలు

ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం.

ఏపీ జీఎస్టీ సవరణ బిల్లుకు అంగీకారం.

ఏపీ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్, ఏపీ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ ఆర్డినెన్స్ కు ఆమోదం.

కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్ గా నాలుగు మండలాలు, ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడానికి ఆమోదం.

పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీని పిఠాపురం హెడ్ క్వార్టర్ గా ఏర్పాటుకు అంగీకారం.

అమరావతి పల్లె వెలుగు న్యూస్

-మిగతా2లో

## ఆంగ్లో -ఇండియన్స్ సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

మంత్రి ఫరూక్ ను కలిసిన ఏడు రాష్ట్రాల ప్రతినిధుల బృందం

2లో



అమరావతి నవంబర్ పల్లె వెలుగు న్యూస్

రాష్ట్రంలో ఉన్న ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సంక్షేమానికి, వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

అమరావతి నవంబర్ పల్లె వెలుగు న్యూస్

ఇటీవల అమెరికాలో లోకేశ్ పర్యటన

లోకేశ్ టూర్ గ్రాండ్ సక్సెస్ అయిందన్న మంత్రులు

లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని కితాబు

2లో







## అధికారులకు సమాచారం అందిన స్పందన కరువు

- కబ్జాదారులు బెదిరింపులు

- ఎమ్మెల్యే, కలెక్టర్ వెంటనే స్పందించాలి: ప్రజలు

పాములపాడు నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్

నందికొట్కూరు నియోజకవర్గం, మండల కేంద్రమైన పాములపాడు లో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించుకునే నాథుడే కరువైపోయారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని పత్రికా మీడియాలు అధికారులకు సమాచారం అందించిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు అధికారులు నిర్లక్ష్య వైఖరి వహించడం చూస్తుంటే ఆశ్చర్యానికి గురవుతుందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే... గత కొన్ని సంవత్సరాల కిందట ఓ వ్యక్తి బతుకుతెరువు కోసం పారుమంచాల గ్రామం నుంచి పాములపాడు గ్రామానికి వచ్చి వడ్రంగి పనిచేసేవారు. కుటుంబ నివాసం కోసం కొంతమంది వ్యక్తుల సహకారంతో కెసి కెనాల్ కాల్వ, కేజీ రోడ్డు కు సంబంధించిన స్థలంలో పూరి గుడిసె ఏర్పాటు చేసుకున్నారు. అలా కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ఈ భూమి మాది అంటూ ప్రచారం నిర్వహించారు. అప్పట్లో అధికారులు స్పందించి ఇది కేసీ కెనాల్ మరియు కేజీ రోడ్డుకు సంబంధించిన స్థలమని నిర్ధారించి వారిని అక్కడ నుంచి ఖాళీ చేయించారు. తల్లిదండ్రులు చనిపోయిన కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ స్థలం మాది అంటూ ఇద్దరు కొడుకులు ప్రచారం నిర్వహించారు. రేకుల షెడ్డు, ఓ రేకుల షాపు ఏర్పరచుకున్నారు. ఏకంగా నేడు ఓ వ్యాపారికి సెంటు నాలుగు లక్షల ఇరవై వేల చొప్పున అమ్ముకోవడం జరిగిందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

-మిగతా2లో




## ఎన్నికల వేళ మహారాష్ట్ర బీజేపీకి రెబల్స్ బెడద..

# 40 మందిపై వేటు

37 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 40 మంది నేతల బహిష్కరణ

ఝార?ండ్‌లోనూ 30 మందిపై వేటు

ఈ నెల 20న ఎన్నికలు

బరిలో 148 మంది బీజేపీ అభ్యర్థులు

-మిగతా 2 లో

మహారాష్ట్ర పల్లె వెలుగు న్యూస్

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. 37 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 40 మంది నేతలు, కార్యకర్తలను పార్టీ నుంచి బహిష్కరించింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు గానూ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 20న మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. 'మహాయుతి' కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న బీజేపీ 148 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలిపింది.




## సీఎం చంద్రబాబుపై అభ్యంతరకర పోస్టు...

# వెంకట్రామిరెడ్డి అనే వ్యక్తి అరెస్ట్

చంద్రబాబు ఫొటో మార్ఫింగ్

ఫేస్ బుక్ లో పోస్టు

వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు

14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

గుంటూరు పల్లె వెలుగు న్యూస్

ఏపీ సీఎం చంద్రబాబుపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై గుంటూరు డీఎస్పీ జయరాం ప్రసాద్ స్పందించారు.

చంద్రబాబు ఫొటోను మార్ఫింగ్ చేసి ఫేస్ బుక్ లో పెట్టారని వెల్లడించారు. ఈ మేరకు వెంకట్రామిరెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని వివరించారు. అతడిని కోర్టులో హాజరుపరిచామని తెలిపారు. కోర్టు నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించిందని డీఎస్పీ వెల్లడించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆంగ్లో -ఇండియన్స్ సమస్యల పరిష్కారానికి కృషి

మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ పేషి లో ఆంగ్లో-ఇండియన్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి బృందం (ఏపీ %డ% తెలంగాణతో సహా 7 రాష్ట్రాలతో కూడినది) మంత్రి ఫరూక్ ను కలిశారు.ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా.ఎ.రాయ్ రోజారియో, ప్రధాన కార్యదర్శి

**ఎన్.పాట్రిక్ డూలాండ్,**

**సభ్యులు బార్బరా ఆన్ బెర్చీ,**

అమలా వాలెస్,నిక్సన్ డి'క్రూజ్, కొరెట్టా అలియాస్ కవిత,కోరిన్ న్యూబెగింగ్ లు మంత్రి ఫరూక్,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే హర్షవర్ధన్,ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి డాక్టర్ ఏ.శేఖర్ ల దృష్టికి ఆంగ్లో ఇండియన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో దాదాపు లక్ష దాకా ఆంగ్లో ఇండియన్స్ జనాభా ఉందని, అయితే ఎటువంటి అభివృద్ధికి సంక్షేమానికి నోచుకోలేక పడుతున్న ఇబ్బందులను ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఆంగ్లో ఇండియన్స్ కు చట్టసభల్లో ప్రాతినిధ్యానికి కేటాయింపులు, ఉన్నత విద్య అభ్యాసనం, ఉపాధి కోసం రిజర్వేషన్ అమలు,బ్యాంకుల నుంచి రుణాలు అందేలా సరళీకృతమైన విధానాలు తో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ఆంగ్లో ఇండియన్స్ కు దక్కాల్సిన సంక్షేమ ఫలాలు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో భాగంగా వివిధ సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించే చర్యలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం జరిగిందని అన్నారు.ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు, వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలను సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా చేపట్టేందుకు అన్ని చర్యలు



తీసుకుంటామని ఫెడరేషన్ ప్రతినిధుల బృందానికి మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు.అనంతరం సిక్కుల సంఘం ప్రతినిధులు కూడా మంత్రి ఫరూక్ ను కలిశారు. ఏపీలో సిక్కుల ఆర్థిక స్వావలంబన, సంక్షేమం కోసం ప్రత్యేకంగా సిక్కుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలవాలని ప్రతినిధులు మంత్రిని కోరారు. సిక్కు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై కూడా సీఎం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్ :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మరికొద్ది రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి కుమార్తె వివాహం జరగనుంది. ఈ వేడుకకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించినట్లు తెలుస్తుంది.

కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం బుధవారం చేపట్టింది. కులగణన చేస్తే ఏ కులం వాళ్ళు ఎంత మంది ఉన్నారు. ఎవరు పేదలు, ఎవరికి ఆస్తులు ఉన్నాయనే అంశం తెలుస్తుంది. నవంబర్ 6వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెలాఖరుతో ముగియనుంది. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సైతం ఈ కుల గణన అంశాన్ని ప్రస్తావించింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కులగణన కార్యక్రమం చేపడతామని ఆ పార్టీ ప్రచారస్త్రంగా వాడుకుంది.

దీంతో ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. అందులోభాగంగా కులగణనను రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టింది. ఇంకోవైపు కులగణన ప్రారంభానికి ముందు రోజో.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా కులగణన అంశంపై బోయనపల్లిలో కాంగ్రెస్ కీలక నేతల సమావేశానికి రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కులగణనకు సంబంధించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.




ఈ కులగణన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాలుపంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలు ఒక పూట మాత్రమే పని చేస్తాయి. రెండో పూట పాఠశాల సిబ్బంది ఈ కులగణన కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# కాలానికి ముందు నడిచిన ఆర్థికవేత్త

'మీ ఆంధ్రజ్యోతికి కాలమ్ రాయడం నాకు సంతోషమే.. కాని ప్రతి వారమూ రాయలేను' అని రెండునెలల క్రితం చెప్పిన ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆర్థిక సలహామండలి చైర్మన్ బిబేక్ దేబ్‌రాయ్ నవంబర్ 1న అనారోగ్యంతో మరణించారు. చాలా కాలం క్రితం యూపీఏ హయాంలో ఆయన ఆంధ్రజ్యోతికి కాలమ్ రాసేవారు. అప్పుడు ఆయన సోనియాగాంధీ చైర్మన్‌గా ఉన్న రాజీవ్ గాంధీ పౌండేషన్‌లో పనిచేసేవారు. 1991లో ఆర్థిక ఉదారీకరణ తర్వాత వెలుగులోకి వచ్చిన వారిలో బిబేక్ దేబ్‌రాయ్ ఒకరు. అమర్త్యసేన్, వై. వేణుగోపాల్ రెడ్డి, రఘురామరాజన్, అనంత్, అరవింద్ పనగ్రియా లాంటి కొద్ది మంది ప్రముఖ భారతీయ ఆర్థికవేత్తలకు సమస్కంధుడు వివేక్ దేబ్‌రాయ్.

పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టకపోతే దేశంలో అభివృద్ధి రేటు ఇంత వేగంగా పెరిగేది కాదని, మౌలిక సదుపాయాల కల్పన పుంజుకునేది కాదని కొద్ది రోజుల క్రితం తమిళనాడులో పీవీ స్మారకోపన్యాసంలో చెప్పిన దేబ్‌రాయ్ కోల్‌కతా ప్రెసిడెన్సీ కాలేజీ, పూణె గోఖలే ఇనిస్టిట్యూట్, ఐఐఎఫ్‌టిల్లో పనిచేశారు. ఆయన భారతదేశ భావజాలం, సంస్కృతి పూర్తిగా ఇముడ్చుకున్న స్వదేశీ ఆర్థిక నిపుణుడు. 40వ ఏట సంస్కృతం నేర్చుకుని మహాభారతం, రామాయణంతో పాటు అనేక పురాణాలను ఆంగ్లంలో అనువదించిన బిబేక్ దేబ్‌రాయ్ పాత వ్యవస్థల్ని సృజనాత్మక విధ్వంసం చేయడం ద్వారానే కొత్త వ్యవస్థల్ని ఏర్పర్చగలమని విశ్వసించే ఆధునికుడు. నిజమైన ఆధునిక ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలంటే కాలం చెల్లిన చట్టాల్ని రద్దు చేయాలని, రెడ్ టేపిజం, అవినీతిని అంతం చేయాలని, న్యాయ సంస్కరణలతో పాటు మొత్తం రాజ్యాంగాన్నే తిరగరాయాలని ఆయన వాదించారు. పెండింగ్‌లో ఉన్న వేలాది కేసులు పరిష్కారం కావడం, న్యాయమూర్తుల నియామకాలు, గవర్నర్ల పాత్ర, ఎన్నికల సంస్కరణలపై విప్లవాత్మక నిర్ణయాలు అవసరమని ఆయన చెప్పారు. అంతర్జాతీయ వర్తకం, పెట్టుబడులపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, పరిపాలనా సంస్కరణలను, వికేంద్రీకరణను, సమాఖ్య స్ఫూర్తిని సమగ్రంగా అమలు చేయాలని ఆయన విశ్వసించారు. ఏడవ షెడ్యూలులో చెప్పిన విధంగా రాష్ట్రాల అధికారాలను కాపాడాలని, స్థానిక సంస్థలకు పూర్తిగా సాధికారిత కల్పించాలని ఆయన చెప్పారు.

రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌లో పనిచేసినప్పుడు గుజరాత్ ఆర్థిక నమూనాను సమర్థించినందుకు బయటకు వెళ్లాల్సి వచ్చిన బిబేక్ దేబ్‌రాయ్ ప్రధానమంత్రి సలహాదారుగా ఉన్నప్పటికీ ఆయన సలహాల ప్రకారమే మోదీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వహించిందని చెప్పలేము. బిబేక్ దేబ్‌రాయ్ లాంటి వారు తమ కాలాని కంటే ముందు ఆలోచించి స్వల్పకాలిక లక్ష్యాలు కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్ణయించుకోవడంలో ప్రభుత్వానికి సలహా నిస్తారు. 2047 కల్లా వికసిత భారత్, అమృతకాల్ అన్న పదాలు ఆయన ఆలోచనల నుంచే పుట్టాయి. కాని నినాదాలు చేయడమే కాని ఆచరించడంలో పాలకులు శ్రద్ధ చూపకపోతే ఆర్థికవేత్తలు మాత్రం ఏమి చేయగలుగుతారు? ఉదాహరణకు వచ్చే ఏడాది కల్లా భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గత ఏడాది బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ



ఏడాది జనవరిలో మాట మార్చి 2027%–%28 నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోనున్నట్లు ప్రకటించారు. బిబేక్ దేబ్‌రాయ్ ఈ విషయంలో స్పష్టంగా ఉన్నారు. 'రూపాయి విలువతో అంచనా వేసే జీడీపీని డాలర్లకు మార్చి 5 ట్రిలియన్లకు చేరుకోవడం సాధ్యమా? అలా జరగాలంటే మన జీడీపీ కనీసం 10 శాతం దాటాలి' అని చెప్పారు.

14వ ఆర్థిక సంఘం చైర్మన్ వై.వి రెడ్డి చేసిన అనేక ప్రతిపాదనలను బిబేక్ దేబ్‌రాయ్ ప్రభుత్వానికి సూచించారు. భారతదేశంలో పరిపాలన అత్యధికంగా కేంద్రీకృతం అయిందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారాల వికేంద్రీకరణ, నిధుల పంపిణీ, కేంద్ర ప్రాయోజిత పథకాలను పునర్వ్యవస్థీకరించడం. రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెంచడం వంటి 14వ ఆర్థిక సంఘం చేసిన సిఫారసులను అమలు చేయాలని ఆయన సూచించారు. అసలు ఫైనాన్స్ కమిషన్లను శాశ్వతం చేయాలా లేక రద్దు చేయాలా అన్న చర్చను రేకెత్తించారు. రాష్ట్రాలకు పన్నులు, నిధుల పంపిణీ వాటాను రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించవచ్చు కదా అని ఆయన వాదించారు. కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి ఆయన కొత్త అధ్యాయాన్ని తెరిచారు.

రిజర్వు బ్యాంకుకు స్వతంత్ర ప్రతిపత్తి లేదని స్పష్టంగా చెప్పిన వారిలో బిబేక్ దేబ్‌రాయ్ ఒకరు. మన వ్యవస్థలో అలాంటి అవకాశం లేదని, విత్త విధానం, ఆర్థిక విధానం వేర్వేరు కాదని ఆయన చెప్పారు. ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి నీతి ఆయోగ్‌ను, ఆ తర్వాత, జీఎస్టీ కౌన్సిల్ నేర్పాటు చేసిన తర్వాత భారతీయ ఆర్థిక సమాఖ్య స్ఫూర్తిలో మౌలిక మార్పులు వస్తున్నాయని వేణుగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యతో ఆయన పూర్తిగా ఏకీభవించారు. ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసిన తర్వాత ఏర్పడిన అసమానతల్ని పూరించేందుకు సంస్థాగత యంత్రాంగం అవసరమని ఆయన వాదించారు. డాలర్ డినామినేషన్‌తో కూడిన బాండ్లలో విదేశాలనుంచి అప్పులు తీసుకోవాలని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనను బిబేక్ దేబ్ రాయ్‌తో పాటు వైవి రెడ్డి, రంగరాజన్, రఘురామరాజన్ కూడా విమర్శించారు. దీనివల్ల దేశం శ్రీలంకలాగా స్వతంత్రత కోల్పోతుందని హెచ్చరికలు రావడంతో ప్రభుత్వం ఆ బడ్జెట్ ప్రసంగాన్ని తయారు చేసిన అధికారిని తప్పించాల్సి వచ్చింది.

ప్రభుత్వ రంగ అసమర్థత సంకెళ్ల నుంచి భారత ఆర్థిక వ్యవస్థను విముక్తి చేయాలని వాదించిన వారిలో బిబేక్ ఒకరు. అంతర్గత వనరులను సృష్టించలేని రైల్వే లాంటి వ్యవస్థలను అభివృద్ధి చేయాలంటే భారీ ఎత్తున ప్రభుత్వ రంగ, ప్రైవేట్ భాగస్వామ్యం అవసరమని ఆయన చెప్పారు. పెరుగుతున్న ప్రయాణీకులు, రవాణా అవసరాల రీత్యా 2030 నాటికి 50 లక్షల కోట్లు అవసరమని, అది కేవలం ప్రభుత్వరంగమే సమకూర్చలేదని ఆయన వాదించారు. కాని రైల్వేలో ఆయన ఆశించినంత భారీ మార్పులు జరుగుతున్న దాఖలాలు కనపడడం లేదు.

పన్ను వ్యవస్థను సరళతరం చేసి పన్నును చెల్లించేవారి సంఖ్య పెంచేందుకు ఆయన 15 సంవత్సరాల లక్ష్యాన్ని నిర్దేశిస్తూ నీతీ ఆయోగ్‌కు ఒక పత్రాన్ని ఏడేళ్ల క్రితమే సమర్పించారు. కాన్ని పట్టించుకున్న నాథుడే లేడు. 'మన దేశంలో విద్యారంగం నాణ్యత అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా లేదు. ప్రభుత్వాలు పూర్తిగా దృష్టి కేంద్రీకరించి, వనరుల్ని కేటాయించి, అధ్యాపకులు, తల్లిదండ్రులతో చర్చించి దేశమంతా ఒకే రకమైన నాణ్యమైన విద్య అందించేలా చూడాలి' అని ఆయన చెప్పారు. కాని ఆధునిక భారతదేశానికి అవసరమైన నాణ్యమైన విద్యను కల్పించడంలో మనం ఎన్నో దశాబ్దాలు వెనుకబడి ఉన్నాం.

దేశంలో పోషకాహారం లేకపోవడం మనకు కనపడని ఆకలితో సమానమేనని బిబేక్ దేబ్‌రాయ్ చెప్పారు. ఈ కనపడని ఆకలి వల్ల పుట్టుక లోపాలు, శిశుమరణాలు, అంధత్వం వంటి వాటికి దారితీస్తుందని ఆయన చెప్పారు. వివేక్ దేబ్‌రాయ్ లాంటి ఆర్థిక విజ్ఞుల ప్రోద్బలం వల్లే 80 కోట్ల మందికి ఆహార ధాన్యాల పంపిణీ జరుగుతోంది. 'సంస్కరణలంటే ఏమిటి? వ్యక్తులు, సమూహాలు, సంస్థల్లో మార్పులు రావడం. ప్రభుత్వం అవసరమైన చోట ప్రజల పట్ల తన బాధ్యతను విస్మరించకుండా అనసరమైన చోట్లనుంచి తప్పుకోవడం కావాలి' ఆయన రాజస్థాన్ కేడర్‌కు చెందిన తెలుగు అధికారి వి. శ్రీనివాస్ పుస్తకానికి రాసిన ముందుమాటలో పేర్కొన్నారు. భారతదేశంలో అవినీతిపై ఆయన ఒక పుస్తకమే రాశారు. మన జీడీపీలో ప్రభుత్వ అధికారుల అవినీతి, రియల్ ఎస్టేట్‌తో సహా వివిధ రంగాల్లో ఎంత శాతం ఉన్నదో ఆయన పూసగుచ్చినట్లు తెలిపారు. కాని అవినీతిపై ప్రభుత్వం మాటల్లోనే కాని చేతల్లో ఏమీ చేయదని రోజురోజుకూ రుజువవుతోంది.

కేంద్రం నిర్విచక్షణగా వసూలు చేస్తున్న సెస్‌లు, సర్ ఛార్జీల వల్ల ఫైనాన్స్ కమిషన్ నిర్ణయించిన పన్నుల పంపిణీ అనే దానికే అర్థం లేకుండా పోయింది. వైవిరెడ్డి హయాంలో 14వ ఆర్థిక సంఘం నిర్ణయించిన అత్యధిక పంపిణీకి అర్థం లేకుండా పోయింది. భారతీయ పన్ను వ్యవస్థలో సెస్‌లు, సర్ ఛార్జిలు శాశ్వత లక్షణంగా మారిపోయాయి. సెస్‌ల వినియోగంలో పారదర్శకత లేదు. జాతీయ ప్రాధాన్యత గల రంగాలకే కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలు చేయాలని ముఖ్యమంత్రుల కమిటీలతో పాటు అనేక కమిటీలు సిఫారసు చేసినప్పటికీ కేంద్ర ప్రాయోజిత పథకాలు రాష్ట్రాల జాబితాలో ఉన్న అంశాల్లోకి కూడా చొచ్చుకుపోయాయి. రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్ర పథకాలను పునర్వ్యవస్థీకరించకూడదని బిబేక్ దేబ్‌రాయ్ చెప్పిన మాటల్ని కేంద్రం విస్మరిస్తోంది. అధికరణ 282 ప్రకారం చేసే ప్రాయోజిత పథకాల క్రింద గ్రాంట్లు ఫైనాన్స్ కమిషన్ బదిలీలకు మించిపోతున్నాయి. ఉచితాలను బిబేక్ దేబ్‌రాయ్ తీవ్రంగా విమర్శించారు. దేశమంతటా బీజేపీ పాలిత రాష్ట్రాలతో పాటు అన్ని రాష్ట్రాలు ఉచితాలను, రాయితీలను ఎడా పెడా కల్పించడంపై ఆయన వ్యాఖ్యానిస్తూ 'మన ప్రజలు దేనికి అర్హులవుతారో అవే వారికి లభిస్తాయి' అని వ్యాఖ్యానించారు. మీరు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ కదా.. మీ సలహాలన్నీ అమలు అవుతున్నాయా అని ప్రశ్నిస్తే 'నా పాత్ర ప్రధానమంత్రికి సలహా ఇవ్వడం మాత్రమే. అది కూడా ఆయనకు అవసరమైనప్పుడే' అని బిబేక్ దేబ్‌రాయ్ నిర్వేదంగా అన్నారు!

# చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ...

గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల్లో 2014 నుంచి 2019 సంవత్సరాల మధ్య పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులను చెల్లించేందుకు ఆమోదం.

జ్యుడీషియల్ ఆఫీసర్ల రిటైర్మెంట్ వయసును 60 నుంచి 61కి పెంచేందుకు ఆమోదం.

పల్నాడు జిల్లాలోని ఆరు మండలాలు, 92 గ్రామాలు... సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1,069.55 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణ ప్రాంతం... బాపట్ల జిల్లాలోని ఐదు మండలాలు, 62 గ్రామాలను సీఆర్డీయే పరిధిలోకి తీసుకురావడానికి ఆమోదం.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లను నేరుగా విద్యార్థుల కాలేజీల బ్యాంక్ అకౌంట్లకు పంపేలా నిర్ణయం.

# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

ఏపీ మంత్రి నారా లోకేశ్ కు ఇవాళ ఇతర మంత్రులు అభినందనలు తెలియజేశారు. ఏపీ కేబినెట్ మంత్రులు ఉండవల్లిలోని లోకేశ్ నివాసానికి వచ్చారు. లోకేశ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

అమెరికాలో వారం రోజుల పాటు సాగించిన పెట్టుబడుల యాత్రను లోకేశ్ గ్రాండ్ సక్సెస్ చేశారని మంత్రులు కొనియాడారు. ఏపీకి పెట్టుబడులు రాబట్టేందుకు, పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించేందుకు లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని అభినందించారు.

నారా లోకేశ్ అమెరికా పర్యటనలో వరుస భేటీలతో ఫుల్ బిజీగా గడిపారు. దాదాపు 100 కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను వారికి వివరించారు.

ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, పరిశ్రమల స్థాపనకు అత్యంత అనువైన వాతావరణం ఉందని లోకేశ్ వారికి తెలియజేశారు. భారత్ లోనే బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని వారికి స్పష్టం చేశారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు




అలాగే బి క్లాస్ కాల్వ సంబంధించిన పొలాల రైతులు కూడా అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ భూమి కబ్జా గురై ఓ వ్యాపారికి అమ్ముకున్నట్లు పత్రికలలో ప్రచురణ ద్వారా అధికారుల దృష్టికి చేరవేయడం అయింది. కబ్జా చేసిన వ్యక్తులు, కొన్న వ్యాపారి గ్రామంలో కబ్జాలైన ప్రతి స్థలాన్ని ఖాళీ చేయాలని, అప్పుడే మేము కూడా ఇక్కడ నుంచి వెళ్ళిపోతామని లేకుంటే మా జోలికొస్తే మీ అంతు చూస్తామంటూ బెదిరింపులు చేస్తున్నారు. ఈ విషయాన్ని లస్కర్, వర్క్ ఇన్స్పెక్టర్, ఏఈ లకు సమాచారం తెలిపిన అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యం కలుగుతుంది. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం కబ్జా గురైనటువంటి స్థలాలపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలుపుతున్న అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లు వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలకు కబ్జాకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత వారిదేనని గ్రామ ప్రజలు తెలిపారు.

# ఎన్నికల వేళ మహారాష్ట్ర బీజేపీకి రెబల్స్ బెడద..

పార్టీ నిబంధనలను, క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై వేటు తప్పదని బీజేపీ ఇప్పటికే హెచ్చరించింది. అనుకున్నట్టే గీత దాటిన 40 మంది రెబల్స్‌ను గత రాత్రి పార్టీ నుంచి బహిష్కరించింది. రెబల్స్‌పై వేటు వేయాలన్న నేతలు, క్యాడర్ డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. వారిపై చర్యలు తీసుకోకుంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేయడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ సీనియర్ ఒకరు తెలిపారు.

బీజేపీ తన అభ్యర్థులను నిలబెట్టిన చోట మాత్రమే కాకుండా శివసేన, ఎన్సీపీ బరిలోకి దిగిన నియోజకవర్గాల్లోనూ తిరుగుబాటుదారుల బెడద ఉండడంతో అక్కడ హాని జరిగే అవకాశం ఉందని భావించి వారిని పార్టీ నుంచి బహిష్కరించినట్టు వివరించారు. కాగా, ఝార?ండ్‌లోనూ మంగళవారం 30 మందిని బీజేపీ బహిష్కరించింది.

# క్వార్జ్ కొండపై తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దు



**అరకులోయ, నవంబరు 6 పల్లె వెలుగు న్యూస్ :** మండలంలోని మాదల పంచాయతీ దాబుగుడ గ్రామ సరిహద్దులోని క్వార్జ్ కొండపై మైనింగ్ తవ్వకాలకు అనుమతి ఇవ్వొద్దంటూ దాబుగుడ గ్రామస్థులు బుధవారం ఆందోళన చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ కొందరు స్థానిక నేతల ప్రోత్సాహంతో దాబుగుడ క్వార్జ్ కొండపై తవ్వకాలకు మైనింగ్ మాఫియా ప్రయత్నాలు చేస్తోందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని హెచ్చరించారు. 2019లో అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడ తవ్వకాలు జరిపేందుకు గ్రామసభ, పీసా అనుమతి సభ పెట్టేందుకు ప్రయత్నిస్తే గిరిజన సంఘం, గ్రామస్థులు అడ్డుకుంటే వెనుదిరిగారన్నారు. ఇప్పుడు మళ్లీ కొండపై తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిని అడ్డుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి, గిరిజనులకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని, అక్రమ మైనింగ్ తవ్వకాలను అనుమతులు ఇవ్వొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దాబుగుడ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందని ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ, చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. ఈ దఫా 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి... సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దీంతో రైతుల వడ్లు దళారుల పాలయ్యాయని విమర్శించారు. ఇది రైతు ప్రభుత్వం కాదని... రాబందు ప్రభుత్వమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం

## గిరిజన గురుకులాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల ధర్నాకు తరలి రండి

### -గిరిజన సంఘ నేతలకు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్ :విజయవాడ ధర్నా చౌక్ లో జరుగుతున్న గిరిజన గురుకులాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల ధర్నాకు గిరిజన ప్రజా సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొంటున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున గిరిజనులు, వివిధ సంఘ నేతలు ప్రతి ఒక్కరు పాల్గొని వారికి అండగా నిలిచి ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించేంతవరకు పోరాటం సాగించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ గిరిజనులకు జిపిఎస్ కార్యాలయం నుండి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ అర్ధాకలితో 15 ఏళ్లుగా గురుకులాల్లో చాలీచాలని జీతాలతో విద్యాబోధన అందిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణగా నిలిచిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం మెగా డీఎస్సీ నుంచి మినహాయించాలని కాంట్రాక్ట్ రెగ్యులర్ టీచర్స్ గా కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో గిరిజన గురుకులాల్లో మాత్రమే ఔట్సోర్సింగ్ విధానం అమలు అవుతుందని, గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల్లో దాదాపు 15 ఏళ్లుగా 1633 మంది ఉపాధ్యాయులుగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని గుర్తు చేశారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోయినా ఎన్నో ఏళ్లుగా గురుకులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చే బహుమతి ఇదేనాని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల పైన పడాల్సింది పోయి పోస్టులను మెగా డీఎస్సీలో భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. అదే జరిగితే వారంతా బ్రతుకుతెరువు కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, వివిధ గిరిజన సంఘ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవాడ ధర్నా చౌక్ లో జరుగుతున్న ధర్నాలో పాల్గొని గిరిజన ఉపాధ్యాయుల గౌరవం నిలబెట్టాలన్నారు.

## సిపిఎం పార్టీ నంద్యాల మండల మహాసభను జయప్రదం చేయండి




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్ :నవంబర్ 9 వ తేదీ నంద్యాల మండల సిపిఎం మహాసభ నంద్యాల పట్టణంలోని నరసింహయ్య భవనంలో జరుగుతుందని సిపిఎం పార్టీ నంద్యాల మండల మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు వి, బాల వెంకట్ తెలిపారు.

బుధవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సిపిఎం పార్టీ పట్టణ నాయకులు రత్నమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సిపిఎం పార్టీ నంద్యాల మండల మూడో మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాల పైన చర్చించి, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పాలక ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్నటువంటి బాలలకు వ్యతిరేకంగా ఏ విధమైన పోరాటాలు చేయాలని పలు అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి పార్టీ సభ్యుడు,, సానుభూతిపరులు అభిమానులు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పాల్గొని జయప్రదం చేసి పాలకుల విధానాల పైన, రోజురోజుకు ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈ మహాసభలు ఉపయోగపడతాయని వారన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు హాజరవుతున్నారు అని అన్నారు. ఈ సమావేశం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కృష్ణ సంజీవ రాయుడు యూసఫ్ , తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసములో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్ కార్తీక మాసము సందర్భముగా ప్రతీ సోమవారము ఓంకారము, మహానంది, భోగేశ్వరము, యాగంటి, కాల్వబుగ్గలకు ప్రత్యేక బస్సులు నడపబడునని డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు. అదేవిధముగా నంద్యాల జిల్లాలలోని అన్ని డిపోల నుండి శ్రీశైలమునకు ప్రతీ ??? మరియు సోమవారంలలో బస్సులు నడుపబడును. కార్తీకపౌర్ణమి సందర్భముగా 15.11.24 తేదిన అరుణాచలమునకు (%=o%.1750/-)ప్రత్యేక బస్సును నడుపబడును. భక్తులు బ్యాచ్ లుగా ముందుకు వస్తేవారి కోసం సంబంధిత డిపోల నుండి ప్రత్యేక బస్ సర్వీసును ఏర్పాటు చేస్తాము.

ప్యాకేజి టూర్ క్రింద ఒకే రోజులో పంచ శైవ క్షేత్రాలకు ప్రతీ ఆది మరియు సోమవారంలలో నడుపబడును.

నంద్యాల నుండి మహానంది, ఓంకారం, భోగేశ్వరము, యాగంటి, కాల్వబుగ్గ కు నడుపబడును. ఉదయము నంద్యాల డిపో నుండి 06.00 గం.లకు బయలుదేరి రాత్రి 09.00 గం.లకు నంద్యాల డిపో చేరును .చార్జి 500/-

కోవెలకుంట్ల నుండి కన్నేతీర్థం, నయనాలప్ప, ఓంకారం, మహానంది, యాగంటి లకు బస్సులు నడుపబడును. ఉదయము నంద్యాల డిపో నుండి 06.30 గం.లకు బయలుదేరి రాత్రి 08.30 గం.లకు కోవెలకుంట్ల డిపో చేరును . చార్జి 500/-

అదేవిధముగా శబరిమలకు వెళ్ళుట కొరకు భక్తులు బ్యాచ్ లుగా వస్తే అద్దెప్రాతిపదికన బస్సులను ఇవ్వబడును.

## మైనార్టీ సమస్యలపై ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి





### -వక్ఫ్ బోర్డ్ భూములను పరిరక్షించాలి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్ :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వక్ఫ్ బోర్డ్ ఆస్తులను హక్కులను పరిరక్షించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా తంజిమ్ ఇన్సాఫ్ 11వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఇన్సాఫ్ సీనియర్ నాయకులు ఎస్.సలాం ఖాన్ జండా ఆవిష్కరించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సీనియర్ నాయకులు ఎస్ రియాజ్,రాష్ట్ర సమితి సభ్యులు,ఎస్ జిలాని భాష.జిల్లా నాయకులు ఎస్ మజీద్ మియా,డప్పు ఖలీల్,ఎస్ మా భాష,ఎస్ కలాం,ఎస్ మమ్మద్ అలీ,ఎస్ సిద్దిక్ భాష పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ఆల్ ఇండియా తంజీమ్ ఇన్సాఫ్ 2013 ఉత్తర ప్రదేశ్ లోని అలీఘర్ రాష్ట్రంలో దేశంలో మైనార్టీలకు విద్య ఉపాధి కోసం ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు అనేక రాష్ట్రాలలో మైనార్టీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఇన్సాఫ్ కే దక్కుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై అనేక సందర్భాల్లో దాడులు చేస్తూ వారి ఆస్తులను ధ్వంసం చేస్తూ దేశంలో ఏం జరిగినా అవి మైనార్టీలపై ఆరోపణలు గుప్పిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని. వక్ఫ్ బోర్డు ఆస్తుల ఆదాయం వల్ల మైనార్టీలకు విద్య ఉపాధి కోసం ఉపయోగించబడుతుందని వాటిని కూడా అంబానీ ఆదాని లాంటి బడా పారిశ్రామికవేత్తలకు కట్ట పెట్టేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. జిల్లాలో మైనార్టీలకు హక్కుల పరిరక్షణకై ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో అందరు ఏకం కావాలని పై నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గోకారి. ఇన్సాఫ్ నాయకులు ఎస్ రషీద్. ఎస్. మాబు. సూర్య బాబు. ఎస్ నాయబ్ భాష. మధు భాష. రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో చిరు వ్యాపారులకు భరోసా



### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు తెలిపిన చిరు వ్యాపారులు



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06. పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డును, ఆసుపత్రి రోగులను నమ్ముకొని జీవిస్తున్న 27 కుటుంబాల చిరు వ్యాపారుల కళ్ళలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందం నింపారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డు ఫుట్ ఫాత్ ను ఆక్రమించి ప్రయాణికులకు, ఆసుపత్రి రోగులకు ఆటంకం కలిగిస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల తాత్కాలిక రేకుల షెడ్లు, తోపుడు బండ్లను రెండు నెలల క్రితం తొలగించారు.

దీంతో నిరుపేద 27 కుటుంబాల భాధితులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని నెల రోజుల క్రితం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో కలిసి తమ గోడు చెప్పుకున్నారు. మీ సమస్య ఎంపీ శబరి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. గత నెల 26 తేదీన టీడీపీ సభ్యత్వం నమోదు ప్రారంభం కోసం నంద్యాలకు వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి ఆసుపత్రి ముందున్న నిరుపేద చిరు వ్యాపారులు తమ గోడు చెప్పుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకొని చాలీ చాలని, అర్ధాకలితో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు అంగల్లు తొలగించడంతో అనేక కష్టాలు పడుతున్నామని, న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపీ శబరి భాధితుల ముందే నంద్యాల మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్, జిల్లా ఎస్. పి ఆదిరాజ్ సింగ్ రాణా లకు ఫోన్ చేసి భాదితుల కష్టాలు వివరించి వారికీ న్యాయం చేయాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన జిల్లా ఎస్. పి ఆదిరాజ్ సింగ్ రాణా భాధితులు సోమవారం తన కార్యాలయంకు వచ్చి తనను కలవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి చెప్పారు. ఎంపీ శబరి చెప్పిన మేరకు జిల్లా ఎస్. పి ని కలువగా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్ పి రోడ్డు ప్రయాణికులకు, ఆసుపత్రి రోగులకు ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా, రేకుల షెడ్లు వేయకుండా తోపుడు బండ్లు పెట్టుకోవాలని చెప్పడంతో తాము అంగీకరించి ఆసుపత్రి ముందు ఎవరికీ ఇబ్బంది లేకుండా చిరు అంగల్లు పెట్టుకొని కుటుంబ పోషణ జరుపుకుంటున్నామని, మాకు సహకరించిన జిల్లా ఎస్. పి కి, ప్రత్యేక చొరవ తీసుకొని మా నిరుపేదలకు అండగా నిలిచిన మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నామని ఆసుపత్రి ముందు ఉన్న చిరు అంగల్ల నాయకులు షేక్ మాసమ్ వలి, కురువ రాముడు, బజ్జీల బాషా, టెంకాయల శివ తదితరులు బుధవారం తెలిపారు.

## అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం..



### వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని.. వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆయన.. కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జిల్లా ముఖ్య పాలనా అధికారిగా పదవీ బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యతను పెంచడం, పేదరిక నిర్మూలన, ఉద్యోగ కల్పన..అనే మూడు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో.. కలెక్టర్ గా.. కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ముందుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు కలెక్టర్ గారికి మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు అనంతరం పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని సెక్షన్ అధికారులు, సిబ్బంది, ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్చాలు, పూల మొక్కలు అందజేసి.. తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే అనుమతులు మంజూరు చేయండి



### కమిషనర్ ఎన్.మౌర్య.



తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 6పల్లె వెలుగు న్యూస్ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉంటేనే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. నగరంలో అనధికారిక అపార్ట్మెంట్ల నిర్మాణం, ప్రకటన బోర్డుల రెన్యువల్, భవన నిర్మాణ ప్లాన్ అనుమతులు, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో బుధవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో దరఖాస్తు చేసిన భవన నిర్మాణాలు, అపార్ట్మెంట్ల నిర్మాణాలకు నిర్దేశిత గడువులోగా తగిన అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎటువంటి అనుమతులు మంజూరు చేయాలన్నా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వారికే ఇవ్వాలని అన్నారు. నగరపాలక సంస్థ అనుమతులు అధికారికంగా ఉన్న అపార్ట్మెంట్లలోని ఫ్లాట్స్ కి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులూ కలగవనే విష యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అధికారులకు సూచించారు. నిబంధనలకు ఉల్లంఘించి ఆక్రమణలకు పాల్పడితే తొలగించడం జరుగుతుందని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. నగరంలో ప్రకటన హోర్డింగ్స్ కి అనుమతులు పరిశీలించి లేని వాటిని తొలగించాలని అన్నారు. అనుమ తులు లేకుండా బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించాలని అన్నారు. కోర్టులో వాజ్యం ఉన్న వాటిని పరిశీలించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశిం చారు. అనుమతులు మంజూరులో ఎటువంటి పొరపాట్లు జరిగినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రజలు కూడా నగరపాలక సంస్థ తరపున అన్ని అనుమతులు ఉన్న అపార్ట్మెంట్స్, లేఔట్లలో ఫ్లాట్స్ కొనుగోలు చేస్తే, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులూ ఉండవని కమిషనర్ ప్రజలకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డి.సి.పి. మహాపాత్ర, ఏ సి పి బాలాజి, రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## కంది పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టండి

కొత్తపల్లి నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్

మండలం లోని ముసలిమడుగు, ఎర్రమటం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి కే మహేష్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడుతూ కంది పంటలో యాజమాన్య పద్ధతులు మరియు పూత దశలో నీటి ఎద్దడికి గురి కాకుండా చూచుకోవాలని అలాగే పూతరాలట నివారణ కోసం ప్లానో ఫిక్స్ 2 ఎం ఎల్/10 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవలెను అని సూచించారు. మినుము పంట వేసే రైతులు మినుము పంటలో కంచపంటగా జొన్న మరియు ఎరపంటగా ఆముదం మొక్కలను వేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతు సేవ కేంద్ర సిబ్బంది రవీంద్ర నాయక్ గౌరమ్మ పాల్గొన్నారు






# టీటీడీ చైర్మన్ గా బి.ఆర్.నాయుడు ప్రమాణ స్వీకారం



తిరుమ నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్ తిరుమల తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా బి.ఆర్. నాయుడు బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ బి.ఆర్.నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ భూ వరహాస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి ఆలయానికి విచ్చేశారు. ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ అధికారులు బి.ఆర్.నాయుడుకు స్వాగతం పలికారు. ఆలయంలో బంగారు వాకిలి వద్ద టీటీడీ ఈవో జె.శ్యామలరావు బి.ఆర్.నాయుడు తో ప్రమాణం చేయిం చారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకోగా రంగ నాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈవో చైర్మన్ ను శాలువతో సన్మానించి స్వామివారి ప్రసాదం, చిత్రపటం, టీటీడీ డైరీలు, క్యాలెండర్ లు అందించారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా దేవాదాయశాఖ సెక్రటరీ సత్య నారాయణ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్ గౌడ్,జాస్తి పూర్ణ సాంబశివ రావు,ఎం.ఎస్.రాజు, నర్సిరెడ్డి, బూంగునూరు మహేందర్ రెడ్డి, అనుగోలు రంగ శ్రీ, ఆనంద్ సాయి, జానకి దేవి తమ్మిశెట్టి, ఆర్.ఎన్.దర్శన్,ఎం.శాంతారామ్, ఎస్.నరేష్ కుమార్, డాక్టర్ ఆదిత్ దేశాయ్ లు ప్రమాణం స్వీకారం చేశారు.

వీరిచే టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. వీరికి రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదాలు అందించగా అధికారులు శ్రీవారి చిత్ర పటం, డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. కాగా మధ్యాహ్నం 2 గంటలకు పి.రామ్మూర్తి ప్రమాణ స్వీకారం చేయను న్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవోలు శ లోకనాథం, ప్రశాంతి, భాస్కర్ లు పాల్గొన్నారు.



## పపంచ మత్స్యకారుల దినోత్సవన్ని నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించండి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్ ):ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించాలని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నాడు ఫిషరీస్ జె. డి. రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో బెస్త సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకి వినతి పత్రం సమర్పించారు.అనంతరం మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను ప్రతి సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నదని ఇక్కడ కూడ మన ఉమ్మడి జిల్లా



కర్నూలులో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను నంద్యాలలో నిర్వహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు పాణ్యం సుబ్బయ్య, జిల్లా నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర విద్యా మందిరం కరస్పాండెంట్ వెంకటరాముడు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యం





**-వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం**

**-ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి**

**-నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల టౌన్ 40 వార్డులో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు . వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పటాన్ హర్షద్ , మునియార్ నవాజ్ , అబ్బాస్ , దర్గా జాఫర్ , దర్గా జాహిద్ , పఠాన్ జాకీర్ , మునం , యూసుఫ్ , జగ్గును , మొహధర్ , షాహిన్ షా , అశోక్ , ఎల్లయ్య , అమీర్ , అయూబ్ , కిషన్ సెట్ , సునీల్ , ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలుకు యం సి సి బృందాలు ఏర్పాటు.

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ఏలూరు, చీఫ్ బ్యూరో నవంబరు, 6పల్లె వెలుగు న్యూస్ ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నేపద్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకోసం ప్రత్యేక అధికార బృందాలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. మున్సిపల్, మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ఈ బృందాలు పర్యవేక్షిస్తాయన్నారు. మున్సిపల్, మండల వారీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం 22 ఎంసిసి బృందాలు, 21 స్పెషల్ వీడియో బృందాలు ఏర్పాటు చేశారు. భీమడోలు, దెందులూరు, ఏలూరు రూరల్, నిడమర్రు, పెదపాడు, పెదవేగి, చింతలపూడి, ఉంగుటూరు, లింగపాలెం, వేలేరుపాడు, పోలవరం, జీలుగుమిల్లి, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం అర్బన్, రూరల్, బుట్టాయిగూడెం, ద్వారకాతిరుమల, కుక్కునూరు, టి. నర్సాపురం, కొయ్యలగూడెం మండలాలతోపాటు ఏలూరు కార్పోరేషన్ లో 2 ఎంసిసి బృందాలను ఏర్పాటు చేశారు. వీటికి అధనంగా 21 ప్రత్యేక వీడియో బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థుల మార్గదర్శకత్వం కోసం ఎన్నికల ప్రవర్తనానియమావళి జిల్లాలో అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల్ సంఘం మార్గదర్శకాలను అనుసరించి ఎంసిసి మరియు ప్రత్యేక వీడియా బృందాలు ఎప్పటికప్పుడు సంబంధిత రెవిన్యూ అధికారులకు రోజువారీ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నరు.



## పైప్‌లైన్ పనులు వేగవంతం చేయండి

### మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సుంకేసుల జలాశయం నుండి మునగాలపాడు సంబర్ స్టోరేజ్ ట్యాంకు వరకు రూ.82 కోట్లతో నిర్మిస్తున్న పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశించారు. బుధవారం సుంకేసుల జలాశయం వద్ద ఇంటెక్ వెల్, పైప్‌లైన్ పనులను కమిషనర్ పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి, జలాశయం నీటి సామర్థ్యం, ఎస్.ఎస్. ట్యాంకుకు సరఫరా వంటి వివరాలను కమిషనర్ అడిగితెలుసుకున్నారు. అలాగే రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిని కమిషనర్ పరిశీలించారు. నదిని శు భ్రంగా ఉంచాలని, అనవసరమైన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, డిఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ నాగశేఖర్, ఏజెన్సీ ఇంజినీర్ సుబ్బయ్య, నగరపాలక ట్రైనీ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బేతంచెర్ల గూటుపల్లె గ్రామములో పొలం పిలుస్తోంది కార్యక్రమం.




బేతంచెర్ల నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల మండలం గూటుపల్లె గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం ను బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంది, ఉల్లి, పొగకు మొదలగు పంట లను పరిశీలించడం జరిగింది.

ఈ రబీ సీజన్ లో పంటలు వేసిన రైతులు, పంటలకు భీమా కోసం బ్యాంక్ లో లోన్ ఉండే రైతులు బ్యాంక్ లో ప్రీమియం చెల్లించాలి, బ్యాంక్ లో లోన్ లేని రైతులు మీ సేవ కేంద్రాల్లో ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలియ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ రాజు నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.......క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నెల్లూరు, కాకినాడ జిల్లాల్లో జరిగే బాలికల అండర్ 14, అండర్ 19 జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామానికి చెందిన బాలికలకు ఎం.పి దంపతులు ఉచితంగా హాకీ బ్యాట్లు, బాల్స్ , బూట్లు, షిన్ గార్డ్స్ అందజేశారు... ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు..

## కొమ్మూరు కొట్టాల గ్రామ సమిపాన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం.



బేతంచెర్ల నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ పద్ధతిలో బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పంచాయితిలో మజారా గ్రామమైన కొమ్మూరు కొట్టాల,రైల్వే గేట్ ప్రాంతంలోవిద్యుత్ సబ్ స్టేషన్ నుగురువారం(నేడే)ప్రారంభోత్సవం గావిస్తారని అక్కడే ఏర్పాటు చేయు సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి డోన్ నియోజకవర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొంటారని గురువారం ఉదయం 11గంటలకు విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం జరుగునని బేతంచెర్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయం వారు తెలియశారు. కనుక తెలుగుదేశం,జన సేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు విద్యుత్ ఉపకేంద్ర ప్రారంభోత్సవానికి హాజరు కాగలరని ప్రకటన ద్వారా తెలిపారు.

## రైతులకు పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలి



కొత్తపల్లె : నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రంలోని గ్రామంలో వరదలు, కరువులతోనష్టపోయిన రైతులకు వెంటనే పెట్టుబడి సహాయం రూ. 20. వేల రూపాయలు అందించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆత్మకూరు కార్యదర్శి కేతం వెంకట శివుడు యాదవ్ డిమాండ్ చేశాడు. ఈ మేరకు బుధవారం స్థానిక కొత్తపల్లె తాసిల్దార్ ఉమారాణి కి వినతిపత్రం అందజేశారు. ఆలాగే వెనుకబడిన రాయలసీమ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశాడు. దీంతోపాటు స్థానిక కొత్తపల్లి మండలంలోని అన్ని చెరువులకు ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణానది జలాలు తరలించాలని డిమాండ్ చేశాడు. అక్రమణకు గురైన చెరువులకు మరమ్మత్తుల చేసి వాటిని బాగు చేయాలి. ప్రస్తుతం సీజన్ లో రబీ పంటలకు ప్రభుత్వమే పంటలను బీమా సొమ్మును భరించి రైతాంగాన్ని ఆదుకోవాలి. గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలనికోరారు

## ఉమామహేశ్వరాలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు





**కొత్తపల్లి: నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని సంగమేశ్వరంలో ఎగువ పుష్కర ఘాటు వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో కార్తీక మాసంలో భాగంగా బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి( లలితా సంగమేశ్వరుడికి), లలితా దేవి అమ్మవారికి కృష్ణా జలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళ హారతి వంటి విశేష పూజా కార్యక్రమాలు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ నిర్వహించారు. ముందుగా భక్తులు సప్త నది జలాలలో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పూజలు జరిగాయి. ఉత్సవ విగ్రహమూర్తులను పల్లకిలో వేయించిన సాయంకాల సమయంలో గ్రామ నలుమూలల పురవీధుల వెంట పల్లకి సేవ నిర్వహించారు.భక్తులు, మహిళలు, యువతులు ఉత్సవ మూర్తులకు కాయ కర్పూరం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

## రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యవర్గం ఎన్నిక



**జూపాడుబంగ్లా నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కమిటీ బుధవారం ఎన్నుకున్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పాలకవర్గం మార్పు చేయడం జరిగింది. లినూతన పాలకవర్గం ఎన్నిక: అధ్యక్షురాలుగా గుండెపోవు జమ్ములమ్మ, ఉపాధ్యక్షుడిగా ఆర్. శ్రీనివాసులు, కార్యదర్శి కే. శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారిగా సి. ప్రసాద్, కొత్త పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల పదవీకాలం మూడు సంవత్సరాలు ప్రతి సంవత్సరం ఐదు మందిని తొలగిపోతూ0టారు మొత్తం 15 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఈఓ సీసీ కరుణాకర్ , హెచ్ డి సీసీ పి .గాంధీ, అకౌంటెంట్ భైరుణ్, వివో ఏలు, భాస్కర్, బాలస్వామి ,లీడర్స్ పాల్గొన్నారు.

## ఉచితంగా మినుము చిరు సంచుల పంపిణీ




**పాములపాడు నవంబరు 6 పల్లె వెలుగు న్యూస్** మండలంలో అన్ని గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఉచితంగా చిరు మినుము సంచులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి రైతుకు 4 కేజీల ఒక ప్యాకెట్ వీబీఎన్ 8 రకం విత్తనంను అందించామన్నారు. 2 సంవత్సరాల నుంచి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఈ రకం విత్తనం చ.ఈడ పీడలను దట్టుకొని, అధిక దిగుబడి ఇస్తుందని పేర్కొన్నారు. ప్రయోత్మకంగా రెండు సంవత్సరాల క్రితమే నిర్ధారణ అయ్యిందన్నారు. కాగా క్షేత్రస్థాయిలో విస్తరింప చేయాలని రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మినుము సాగు చేస్తున్న రైతులు వారు సాగు చేసే విత్తనంతో పాటు కొంత మేర వీబీఎన్ రకం సాగు చేయాలని, వాటి మధ్య తేడా గమనించాలని సూచిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా 1537 ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రంలో వీఏఏ గాయత్రీ, సిబ్బంది చాంద్బాష రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం నల్లమల అటవీ మార్గములో కారును ఢీకొన్న పెద్దపులి



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ మండలం రుద్రవరం అటవీ రేంజి పరిధిలోని దిగువ అహోబిలం ధర్మారెడ్డి పొలం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతం నుండి పెద్దపులి కోతులను వెంటాడుతూ రోడ్డుమీదకు చేరుకుంది అదే సమయంలో ఆళ్లగడ్డ నుండి అహోబిలం దర్శనానికి వెళ్తున్న %ూాజూ%029786 నంబర్ గల కారును పెద్దపులి బలంగా ఢీకొనడంతో పులి గాయాలయింది పెద్దపులి గాయాలతో అడవిలోకి వెళ్లిపోయిందని సమాచారం పెద్దపులి కారును ఢీకొనడంతో కారు డ్యామేజ్ అయింది దీంతో కారులో ఉన్న వారు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు పెద్దపులి గాయాలతో అడవిలోకి వెళ్లిపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని ఊపిరి పీల్చుకున్నామని ప్రయాణికులు తెలిపారు సంఘటన జరిగిన సమాచారం తెలుసుకున్న రుద్రవరం రేంజి సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తు జావలి, సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు సంఘటనా స్థలము చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.





# ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోండి





## -నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలోలి యువతకు ఓటు హక్కు పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు, యువత ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశము ఎక్కువ జనాభా ఉన్నటువంటి దేశం యువత ఎక్కువగా ఉన్న దేశం కూడా కాబట్టి యువత ఎంతో చైతన్యవంతంగా 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా అలసత్వం వహించకుండా తప్పనిసరిగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి. ఇది ఎంతో అవసరం కూడా. దీనికోసం ప్రభుత్వం అధికారులు అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు. యువత బాధ్యత తీసుకోవడం ప్రాథమిక కర్తవ్యం అని అన్నారు. నంద్యాల జిల్లా ఏఎస్ఓ ప్రహ్లాద మాట్లాడుతూ ఓటరు చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని దాని కొరకు యువత మేల్కొనాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమము దేశవ్యాప్తంగా ఎంతో డబ్బును ఖర్చుపెట్టి యువతను చైతన్యం చేయడానికి భారత ఎన్నికల సంఘం కృషి చేస్తుంది కానీ యువత నిర్లక్ష్యం కారణంగా ఆశించిన ఫలితాలు రావడం లేదు అందువలన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి యువత ఓటు హక్కును నమోదు చేసుకోవడం తన ప్రాథమిక హక్కుగా భావించాలి. సంవత్సరం అంతా ఈ కార్యక్రమం జరిగిన తర్వాత జనవరి 2025 సంవత్సరము న తుది జాబితా వెలువబడుతుంది అప్పుడు మీ పేర్లు ఓటరు లిస్టులో ఉన్నాయో లేదో చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఒక ఐదు పైసలు కూడా ఖర్చు కాదు అందువల్ల ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. అప్పుడు ఎన్నికల సమయంలో మంచి నాయకులను ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుంది. యువత కులమతాలకతీతంగా అందరూ ఓటరుగా నమోదు చేసుకోండి అని పిలుపునిచ్చారు. సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తమ కళాశాలలో యువతకు ఓటు హక్కు పై అవగాహన కలిగించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని దీని వలన డిగ్రీ మొదటి సంవత్సరం చేరిన ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఇది ప్రజాస్వామ్య దేశంలో ఎంతో విలువైన అంశమని ఆ చైతన్యము విద్యార్థులలో రావాలని దేశాభివృద్ధిలో యువత పాత్ర గుర్తించాలని అలాగే వారి యొక్క ఓటు హక్కు కూడా ఎంతో విలువైనదని అది దేశ భవిష్యత్తును సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రాథమిక కర్తవ్యం గా భావించి ఇప్పటికైనా నమోదు చేసుకొని వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని దానికి సంబంధించిన అవగాహన వివరాలు నోడల్ ఆఫీసర్ గా వచ్చిన శ్రీకాంత్ రెడ్డి మీకు వివరించారని కాబట్టి తప్పనిసరిగా ఈ అవగాహన కార్యక్రమం ద్వారా స్ఫూర్తిని పొంది ఓటరుగా నమోదు చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్ విజయ్ శేఖర్ యువత కి ఓటరు కార్డు లేకపోతే మీరు విదేశాల్లో వెళ్ళలేరు అలాగే అందరూ ఓటు హక్కు ని విన్యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన అనేక సందేహాలకు ఏ ఎస్ ఓ ప్రహ్లాద గారు చక్కగా వివరించి చెప్పారు. కార్యక్రమంలో ముఖ్య అతిథుల

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులను కళాశాల యాజమాన్యం ఘనంగా మెమెంటో శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెబివి సుబ్బయ్య మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ రేవతి, బాలు,హుస్సేన్ బాబు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నాయకులు చేయూత



**మహానంది నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొత్తకోట్టలలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంబంధించి నష్టపోయిన బాధితులు నక్క సుబ్బుడు,లింగమయ్య కుటుంబాలను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మా రెడ్డి రామయ్య,నల్లబోతుల మల్లికార్జున బుధవారం పరామర్శించారు.అనంతరం ఆర్థిక సహాయంగా రూ.5 వేలు నగదు,రెండు బియ్యం బస్తాలు,నిత్యవసర సరుకులు,కూరగాయలు,చీరలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పిన బాధితులకు ప్రతి ఒక్కరు సహాయం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురునాథ రాయల్,బొనాసి ప్రసాద్,శివ,వేణు,శివ నాగిరెడ్డి,దుర్గ,శ్రీను,శివుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి , ఎన్ఎండి ఫిరోజ్ కి ధన్యవాదాలు తెలియజేసిన ఫుట్ పాత్ వ్యాపారస్తులు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక ప్రభుత్వ ఆస్పటల్ ముందర వ్యాపారాలు చేసుకుంటున్న ఫుట్ పాత్ వ్యాపారస్తులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.గత నెల రోజుల నుంచి చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆ సమస్యలను మంత్రి ఫరూక్ , ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందని మా వ్యాపారాలు గతంలో ఎలాగైతే కొనసాగా అదేవిధంగా కొనసాగింప చేసినందుకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి , ఎన్ఎండి ఫిరోజ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.అలాగే ప్రభుత్వ , పోలీస్ వారి నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకుంటామని హామీ ఇచ్చారు.

## వ్యాచరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత





### -జిల్లా అడిషనల్ ఎస్పీ యుగందర్ బాబు

**నంద్యాల క్రైమ్. నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లాలోని వివిద పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు,సబ్ డివిజన్ స్థాయిలో ఎంపికైన సిబ్బందికి మరియు పోలీసు కుటుంబాలలోని పిల్లలకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో “సైబర్ నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర” అనే అంశం మీద వ్యాచరచన, మరియ వక్తృత్వ పోటీలు, జిల్లాలోని పోలీసులకు “పర్యావరణ పరిరక్షణలో పోలీసుల సవాళ్లు” అనే అంశం మీద వ్యాచరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించిన విషయము అందరికీ విధితమే ఇందులో గెలుపొందిన విజేతలకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగందర్ బాబు చేతులమీదుగా నగదు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుంచి దేశ భద్రత కొరకు సమాజంలో ప్రజల రక్షణ కొరకు పోలీసులు మరియు సైనికులు ప్రాణాలు అర్పిస్తున్నారని వారి ప్రాణ త్యాగం వలన మనం ఈరోజు సురక్షితంగా జీవిస్తున్నామని అలాంటి వారిని స్మరించుకొనడం మన భాద్యత అని,పోలీసులు ప్రజలకు(సమాజానికి) చేయుచున్న సేవలు విధ్యార్థి దశలోనే అవగాహన కల్పించి పోలీసులు ప్రజలకు(సమాజానికి)మరింత చేరువ కావాలనే సదుద్ధేశంతో మరియు వారిలోని విజ్ఞానాన్ని వెలికి తీయుటకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని,పోలీసుల బాధ్యతలు వారుచేయు విధులు మొదలగునవి మీరందరూ తెలుసుకొని ఉంటారని ఆశిస్తూ మీరు బాగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి మీ తల్లిదండ్రులకు మనిషి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని మరియు పోలీసులు వృత్తినైపుణ్యం చూపుతూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ మొదటి బహుమతి 5000 వేల రూపాయలు, రెండవ బహుమతి 3000 వేల రూపాయలు, మూడవ బహుమతి 2000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ ,శ్రీనివాసులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాకు విశేష స్పందన

బనగానపల్లె పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెకెసి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఈ మెగా జాబ్ మేళ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత ప్రారంభించి మాట్లాడుతూ ఉద్యోగం చిన్నదా, పెద్దదా అని సందేహించకుండా ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యం పెంచుకుంటే వేతనాలు పెరుగుతాయన్నారు. ఈ జాబ్ మేళా తో నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.ఈ మేళాకు జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి 122 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా 60 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, %ౠూాజ% సమన్వయకర్త డాక్టర్ బడే సాహెబ్, జేకేసీ సమన్వయకర్త జి. నీతమ్మ, జేకేసీ మెంటార్ ఉమా శంకర్, కంపెనీ ప్రతినిధులు కుప్పన్, వేణుగోపాల్, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంలో కులీల సంఖ్య పెంచాలి


**-పనులు కల్పించకుంటే చర్యలు తప్పవు**



**కొత్తపల్లి: నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, పనులు కల్పించకుంటే చర్యలు తప్పవని ఏపీఓ హరికృష్ణ హెచ్చరించారు మండల కేంద్రంలోని స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు తక్కువ సంఖ్యలో కాకుండా ఎక్కువ సంఖ్యలో ప్రజలు రావడానికి అవగాహన కల్పించి కూలీల సంఖ్య పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనచేశారు అడిగిన వెంటనే ప్రతి ఒకరికి పనులు కల్పించాలని ఆదేశించారు కొత్త వర్క్ లకు ముందుగానే ఎస్టిమేషన్ వేయాలన్నారు 100 రోజులు దగ్గరపడ్డా ప్రతి కుటుంబానికి పని దినలు పూర్తి చేయించాలన్నరు పని కల్పించడంలో ఎలాంటి జాప్యం వహించకూడదు అని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపైచర్యలు తప్పవని హెచ్చరించారు

## భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

**ఆర్ ఐ రాఘవేంద్ర**



గత ప్రభుత్వంలోని రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడమైనదని ఆర్ ఐ రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాఘవేంద్ర మాట్లాడుతూ బుధవారం మిట్టపల్లె గ్రామంలో గత ప్రభుత్వంలో రిసర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి రైతులు నుండి వచ్చిన35 వినతులను స్వీకరించమన్నారు. రైతులు ఇచ్చిన వినతులను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఎక్కువగా జాయింట్ ఎల్ పి ఎం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతా గాయత్రి, గ్రామ సర్వే ర్ తనుజ, వీఆర్వో మధు, గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, గ్రామ నాయకులు మహానంధి రెడ్డి, రామ సుబ్బారెడ్డి, గుండం విజయ నాగేశ్వర్ రెడ్డి, ,వెంకటేశ్వరరెడ్డి (చిన్నన్న), కుళాయి రెడ్డి, శేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గుండం హరికృష్ణ రెడ్డి, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్

**-వైసిపి 4 వార్డు కౌన్సిలర్ టిడిపిలో చేరికలి**

**-వైసీపీకి నంద్యాలలో ఎదురుగాలులు**



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల 4 వార్డ్ టిడిపి ఇంచార్జ్ మజీద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి 4 వార్డ్ కౌన్సిలర్ తబ్రేజ్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టీడీపీలో చేరిక వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఫిరోజ్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు వైసీపీని వీడే పరిస్థితికి వైసిపి పార్టీ దిగజారిందని , వైసిపి పార్టీ నాయకులని కార్యకర్తలను విస్మరించిందని వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు . కాబట్టి వారి ఆత్మ అభిమానం చంపుకొని వైసీపీలో పని చేయలేక 4 వార్డ్ కౌన్సిలర్ తబ్రేజ్ టిడిపిలో చేరారన్నారు టిడిపిలో వారికి సూముచిత స్థానం కల్పించి ప్రజలకు మంచి పరిపాలన అందించి నంద్యాలను అభివృద్ధి చేస్తామన్నారు . అదేవిధంగా కౌన్సిలర్ తబ్రేజ్ మరియు 4 వార్డ్ టిడిపి నాయకులు కలిసికట్టుగా పనిచేసే తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని రానున్న మున్సిపల్ ఎలక్షన్లో నంద్యాల ని క్లీన్ షిప్ చేయాలని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు దియ్యాల రంగ ప్రసాద్ , హరి , మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్ కుమార్ , అక్బర్ , స్వామి నాయక్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎపి రైతుసంఘం జిల్లా విస్తృత సమావేశం.







**నంద్యాల నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లాలో మొక్కజొన్న, సోయా చిక్కుడు విత్తనాలను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలి.

రైతులపై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాలజిల్లా విస్తృత సమావేశం టి. నరసింహాయ భవన్ నంద్యాలలో జిల్లా ఉపాధ్యక్షుడు వి. సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన విస్తృత సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. రుద్రవరం మండలం చిన్న కంభలూరు గ్రామంలో కల్తీ వరి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని కల్తీ విత్తనాలు ఇచ్చిన నీలకంఠేశ్వర సీడ్స్ కంపెనీ పై తగిన చర్యలు చేపట్టాలని బేతంచెర్ల మండలం సీతారామపురం గ్రామంలో తుఫాన్ల వల్ల నష్టపోయిన బంతిపూల తోటల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, నవంబర్ 26న ఎస్ కే యం పిలుపుమేరకు కార్మిక, కౌవులు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వన జరిగే దేశవ్యాప్త నిరసన ర్యాలీలో నంద్యాల జిల్లా సెంటర్లో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలందరూ పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలందరూ తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. వెంకటేశ్వరరావు, ఏ. సురేష్, జిల్లా కమిటీ నాయకులు ఎం, వీరన్న, రాముడు, జి. శ్రీనివాస్ రెడ్డి, పి. సుధాకర్ రెడ్డి రమణమ్మ, మద్దిలేటి, ఓ. ప్రసాద్, వి .రామకృష్ణ, కిష్టన్న రంగాపురం, చంద్ర పాల్గొన్నారు.

**ఏ .రాజశేఖర్. జిల్లా కార్యదర్శి ఏపీ రైతు సంఘం.**





# శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు..

**పల్లె వెలుగు న్యూస్ /చాగలమర్రి న్యూస్ :**

చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.శ్రీ వాసవి విద్యాసమాజం గౌరవ అధ్యక్షుడు మురికి వేణుగోపాల్ , అధ్యక్షులు క్రిష్ణం శివప్రసాద్ అధ్యక్షతన కళాశాల 43వ వార్షికోత్సవం నిర్వహిం చారు.ఈ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

రెండవ వ్యాసరచన పోటీలలో నారాయణ మనీషా విజేత అవ్వగ కరెస్పాడెంట్ రఘురాం చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది.కళాశాల అధ్యాపకుల బృందం చే విశ్రాంత అధ్యాపకులకు ప్రభాకర్ , అన్నా సత్యనారాయణ లకు శాలువ కప్పి , పూలమాలవేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ రఘురామ్,ఇంటర్ కరస్పాం డెంట్ ఆర్ఎస్ రమణ,కమిటీ సభ్యులు పుల్లారెడ్డి, సత్యనారాయణ,శేషయ్య, నర సింహ,చాణిక్య, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ షాబుద్దీన్,ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఓబులేసు , విశ్రాంత అధ్యాపకులు అన్నా సత్యనారయణ,ప్రభాకర్ రెడ్డి ,భగవాన్ , ఎన్ఎన్ఎస్ , కోఆర్డినేటర్ మహేశ్వరయ్య , తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ రఘురాజుకు ఊరట.. అనర్హత వేటును రద్దు చేసిన హైకోర్టు..



స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. రఘురాజుపై అనర్హత వేటును హైకోర్టు రద్దు చేసింది. రఘురాజుపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు. దీనిపై రఘురాజు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పుతో 2027 నవంబర్ 31 వరకు రఘురాజు ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు. హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నిలిచిపోనుంది.

ఎస్ కోట ఎమ్మెల్యే శ్రీనివాస్ కు వైసీపీ టికెట్ ఇవ్వొద్దంటూ జగన్ కు చెప్పడం జరిగింది. అయితే, మాటను ధిక్కరించిన శ్రీనివాస్ కు టికెట్ ఇవ్వడంతో.. మనస్తాపానికి గురైన రఘురాజు.. తన కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి టీడీపీ వాళ్లకు అనుకూలంగా పని చేసినట్లు వైసీపీ నేతలు ఫిర్యాదులు చేశారు. అప్పుడు మండల ఛైర్మన్ గా ఉన్న మోషేన్ రాజుకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మోషేన్ రాజు.. రఘురాజుపై అనర్హత వేటు వేశారు. దీనిపై రఘురాజు హైకోర్టును ఆశ్రయించారు. నేను చేసిన తప్పు ఏంటి? ఎందుకు అనర్హత వేటు వేశారు? అని ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు.

దీనిపై అప్పటి నుంచి కోర్టులో వాదోపవాదాలు జరుగుతూ వచ్చాయి. తాజాగా కోర్టు తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్సీ రఘురాజుపై అనర్హత వేటు రద్దు చేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో 2027 నవంబర్ 31 వ తేదీ వరకు ఎమ్మెల్సీగా కొనసాగుతారని సంచలన తీర్పు ఇచ్చింది. సుదీర్ఘమైన పోరాటం తర్వాత అనుకూలంగా తీర్పు రావడంతో రఘురాజు, ఆయన కుటుంబసభ్యులు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతిమంగా న్యాయం గెలిచింది అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. మరోపక్క అనర్హత వేటు చెల్లదని కోర్టు ఇవ్వడం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఎన్నిక జరుగుతుందా? లేదా? అనే ఉత్కంఠ నెలకొంది. మరోపక్క చూసుకుంటే.. అమరావతిలో వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన జరిగిన విజయనగరం జిల్లా నేతల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి వైసీపీ అభ్యర్థిని కూడా డిక్లేర్ చేయడం జరిగింది. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడిని అభ్యర్థిగా ప్రకటిస్తూ వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.

ఈ నిర్ణయం తీసుకున్న కొద్దిసేపటికే హైకోర్టు తీర్పు వెలువడింది. ఈ నెల 4న ఇచ్చిన నోటిఫికేషన్ ను అనుసరించి ఎన్నిక కొనసాగుతుందా? లేదా? ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళ్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా హైకోర్టు తీర్పుతో ఎమ్మెల్సీ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. న్యాయస్థానం తీర్పును మండలి ఛైర్మన్ అమలు చేస్తారా? లేక అప్పీల్ కు వెళ్తారా? అన్నదానిపై చర్చ నడుస్తోంది.

ఇందుకూరి రఘురాజు వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన పార్టీ మారారని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని వైసీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై మండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని రఘురాజుకు మండలి ఛైర్మన్ నోటీసులు ఇవ్వగా.. ఆయన విచారణకు హాజరు కాలేదు. దీంతో రఘురాజుపై అనర్హత వేటు పడింది. దీంతో ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయ్యింది. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. నవంబర్ 4న నోటిఫికేషన్ విడుదలవగా.. 11 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 12 న నామినేషన్లు పరిశీలిస్తారు. 14 వ తేదీ వరకు ఉపసంహరణ గడవు ఇచ్చారు. నవంబర్ 28న పోలింగ్ జరగనుంది.

## మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-చిన్న పిల్లలకు, లైసెన్స్ లేనివారి వాహనాలు ఇవ్వకూడదు.**

**-గ్రామాల్లో సిసి కెమెలు ఏర్పాటు చేసుకోవాలి**

**కొత్తపల్లి: నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** మనచుట్టూ ఉన్న నేరస్తులు, మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో ఎస్ఐ ఎం. కేశవ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామలలో ఉన్న ప్రజలు ఎలాంటి నేరాలకు గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవితం సాగించాలని అన్నారు అదేవిధంగా మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల జరుగుతున్న నేరాలను దొంగతనాలను అరికట్టడానికి గ్రామలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు వాహనాలు నడిపేటప్పుడు సరైన పత్రాలను, లైసెన్సు, ఇన్సూరెన్స్ ఉండాలని వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు వయస్సు లేని చిన్నపిల్లలకు, లైసెన్స్ లేని వారికి వాహనాలను ఇవ్వడం చట్టరీత్యా నేరం అన్నారు ఆన్లైన్ మోసాలపై ఓటిపి ఫ్రాడ్స్ తో జాగ్రత్తగా ఉండాలన్నారు మన వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోకూడదు అన్నారు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు తల్లిదండ్రులు పిల్లల పట్ల ఆశ్రద్ధ చూపకుండా వారిని గమనిస్తూ చెడు మార్గంలోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# ఎవడబ్బ సొత్తని అరబిందోకు దోచిపెట్టారు



**అమరావతి, నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్ :** 108 అంబులెన్సుల నిర్వహణలో అరబిందో భారీ కుంభకోణానికి పాల్పడిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడి కంపెనీకి ప్రజల సొత్తును జగన్ రెడ్డి దోచిపెట్టారని మండిపడ్డారు. గోల్డెన్ అవర్ పాటించడంలోనూ అరబిందో విఫలమైందన్నారు. గతంలోనే గోల్డెన్ అవర్ విషయం కాగ్ స్పష్టం చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సకాలంలో ఆస్పత్రులకు చేర్చకుండా వందల మంది అమాయకుల ప్రాణాలు బలితీసుకున్న అరబిందో కంపెనీ యాజమాన్యంపై ఐపీసీ 302 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలన్నారు.

అరబిందో కంపెనీ అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 108 అంబులెన్సుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం తమకు రూ.141 కోట్లు చెల్లించాలని అరబిందో కంపెనీ చెబుతోందని.. అరబిందో కంపెనీ ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్ రెడ్డి, తన అల్లుడు రోహిత్‌కు చెందినదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 108 బాధ్యతలను చేజిక్కించుకున్న అరబిందో కంపెనీ వందల కోట్లు దోచుకుని ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీసిందని విమర్శించారు. 108 అంబులెన్సుల నిర్వహణలో అరబిందో కంపెనీ వైఫల్యాన్ని కాగ్ బట్టబయలు చేసిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గోల్డెన్ అవర్ పాటించకుండా అమాయకుల ప్రాణాలు బలితీసేందుకు 108 అంబులెన్సులు ఎందుకు అని ప్రశ్నించారు.

2011 నుంచి 2016 వరకు 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతను జీవీకే సంస్థ సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 2016 నుంచి 2021 వరకు కూడా అదే సంస్థను పొడిగించిందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి రాగానే జీవీకే సంస్థతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని ఒక జీఓ ద్వారా బలవంతంగా రద్దు చేసిందన్నారు. జీవీకే సంస్థ చేసుకున్న ఒప్పందం ప్రకారం ఒక్కో అంబులెన్సుకు నెలకు రూ.1.31 లక్షలు అయితే అరబిందో కంపెనీకి రూ.1.78 లక్షలు చెల్లించారన్నారు. కొత్త అంబులెన్సుకు అయితే నెలకు రూ.2.21 లక్షలకు పెంచారని తెలిపారు. నిర్వహణ ఖర్చుల్లో చేసిన ఈ మార్పులతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.800 కోట్లకు పైగా భారం పడిందన్నారు. ఎవడబ్బ సొత్తు అని అరబిందో కంపెనీకి దోచిపెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరబిందో కంపెనీపై అంత ప్రేమ ఎందుకు అని నిలదీశారు. ఏ2 విజయసాయిరెడ్డి వియ్యకుండి కంపెనీకి ప్రజల సొత్తును దోచిపెట్టేందుకు ఆర్నెళ్లలో 6 జీఓలు ఇచ్చారన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ పర్యవేక్షణలో ఉన్న 108 అంబులెన్సులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఎవరని ప్రత్యేక జీఓ ద్వారా ఆరోగ్య శ్రీ డిప్యూటీ సీఈఓగా నియమించారని అడిగారు. మరో జీవోతో ఉద్యోగోన్నతి కల్పించారన్నారు.

జగన్మోహన్ రెడ్డికి తోడుగా ఏ2 విజయసాయిరెడ్డి జైలులో ఉండి దోచుకోవడానికి సలహాలు చెప్పాడని, చెత్త భాషతో సోషల్ మీడియాలో విమర్శలు చేస్తాడని ప్రజల సొత్తు అప్పనంగా దోచిపెడతారా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయసాయి రెడ్డి వియ్యకుండి కంపెనీ కోసం విచ్చలవిడిగా జీఓలు ఇచ్చి ప్రజల సొత్తు దోచిపెట్టడం క్షమించరాని నేరమన్నారు. అరబిందో కంపెనీ ముసుగులో జరిగిన అరాచకాలపై విచారణ జరపాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. 108 అంబులెన్సుల నిర్వహణ విషయంలో గోల్డెన్ అవర్ పాటించడంలో విఫలమైన ఆ సంస్థపై హత్య కేసు నమోదు చేయాల్సిందే అని పట్టుబట్టారు. ఎంత మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారో తేల్చాలన్నారు. అంబులెన్సుల ట్రిప్పుల నమోదు విషయంలోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఐదేళ్లలో జరిగిన భారీ దోపిడీపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

## వైసీపీ నేతలపై మంత్రి అనగాని సంచలన వ్యాఖ్యలు..



**అమరావతి పల్లె వెలుగు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఇవాళ (బుధవారం) జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్-1982 స్థానంలో ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్-2024కు ఆమోద ముద్ర వేసిన సంగతి విధితమే. ఈ సందర్భంగా వైసీపీ హయాంలో భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు ఏపీలో చేసిన విచ్చలవిడి భూ దందాలను సీఎం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు.

వైసీపీ ప్రభుత్వంలో భూ కబ్జాలు పెరిగిపోయాయని, పేదల భూములను ఆక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించాలని పలువురు మంత్రులు మండిపడ్డారు. వారి భూ దాహానికి ఎంతో మంది ప్రజలు నష్టపోయారని సీఎంకు చెప్పారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి మండలి ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్-2024కు ఆమోదం తెలిపింది. అయితే క్యాబినెట్ సమావేశం అనంతరం ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. భూములు కబ్జా చేసే వారి గుండెల్లో ఈ చట్టం రైళ్లు పరిగెత్తిస్తుంది. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో వైసీపీ గూండాలు రెచ్చిపోయారు. విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. వారి వల్ల నష్టపోయామంటూ భూకబ్జాలపై ఎన్డీయే ప్రభుత్వానికి ప్రతి రోజూ వేల కొద్దీ ఫిర్యాదులు వస్తున్నాయి. ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు గద్దల్లా వాలిపోయేవారని బాధితులు చెబుతున్నారు.

ఇకపై ఈ పరిస్థితి మారబోతుంది. రాష్ట్రంలోని అన్ని రకాల భూములకు కొత్తగా తెచ్చే చట్టం వర్తిస్తుంది. ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వారికి 10 నుంచి 14 ఏళ్లపాటు జైలు శిక్షతోపాటు భారీ స్థాయిలో జరిమానా విధించేలా చట్టం రూపొందించాం. కబ్జాదారునికి అక్రమాస్తులు ఉంటే వాటినీ కబ్జాలుగా పరిగణించి జప్తు చేస్తాం. ఈ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తాం. బాధితులు కోర్టుకైనా వెళ్లవచ్చు లేదా కలెక్టర్ నాయకత్వంలోని కమిటీకైనా ఫిర్యాదు చేయవచ్చు.

# తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ నేత రిమాండ్‌కు తరలింపు



**గుంటూరు పల్లె వెలుగు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకట రామిరెడ్డికి గుంటూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఎన్డీయే ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీడీపీ అగ్రనేతలపై సోషల్ మీడియాలో అభ్యంతరక పోస్టులు పెట్టాడంటూ నవంబర్ 4న అతడిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వం, మంత్రులపై దుష్ప్రచారాలు చేస్తున్నాడంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు వెంకటరామిరెడ్డిని ఇవాళ (బుధవారం) నగరంపాలెం పోలీసులు కోర్టు ఎదుట హాజరు పరిచారు. దీంతో వైసీపీ నేతకు 14 రోజుల రిమాండ్‌ను కోర్టు విధించింది.

కాగా, ఇవాళ జరిగిన క్యాబినెట్ సమావేశంలో సోషల్ మీడియా దుష్ప్రచారంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ అంశంపై మంత్రిమండలి సుదీర్ఘంగా చర్చలు జరిపింది. వైసీపీ నేతలు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ క్యాబినెట్ సమావేశంలో పవన్ చర్చను లేవనెత్తారు. ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంనైన తనపైనా విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. మంత్రులు, ఇంట్లో ఉన్న ఆడవారిపైనా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొంత మంది పోలీసులు సైతం వైసీపీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని ఆయన మండిపడ్డారు.

దీనిపై ఫిర్యాదు చేస్తే పోలీసు అధికారులు సైతం పట్టించుకోవడం లేదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా తానే ఫోన్ చేసినా కొంత మంది ఎస్పీలు స్పందించడం లేదని మండిపడ్డారు. తమ కింది స్థాయి అధికారులపై నెపం నెట్టి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేద్దామని పవన్‌కు చెప్పారు. వైసీపీ వాసనలు ఇంకా వారిలో పోలేదని అంతా సెట్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై చర్చించి వారిని గాడిలో పెడదామని డిప్యూటీ సీఎంకు చెప్పారు. ఈ నేపథ్యంలో సీరియస్ అయిన రాష్ట్ర ప్రభుత్వం అలాంటి అధికారులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును బదిలీ చేయగా, జిల్లాకు చెందిన ఓ సీఐని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితపై అసభ్యకర పదజాలంతో కడపకు చెందిన వర్రా రవీంద్రరెడ్డి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ సీరియస్ కావడంతో కేసు నమోదు చేసిన కడప పోలీసులు మంగళవారం సాయంత్రం అతన్ని అరెస్టు చేశారు. అనంతరం 41ఏ నోటీసు ఇచ్చి వదిలిపెట్టారు. అయితే మరో కేసులో అతడిని అరెస్టు చేసేందుకు కడప పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన రాజంపేట పోలీసులకు రవీంద్రరెడ్డిని అప్పగించకుండా వారు నేరుగా వదిలేశారు. ఈ విషయం కాస్త రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రావడంతో వారిపై చర్యలు తీసుకున్నారు.

## నా భర్తకు ఏదైనా జరిగితే.. హోం మంత్రిదే బాధ్యత



**కడప, నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో వైసీపీ సోషల్ మీడియాలో కీలకంగా వ్యవహరించారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న వర్రా రవీందర్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారంటూ అతడి భార్య కల్యాణి బుధవారం కడపలో ఆరోపించారు. తన భర్త రవీందర్‌రెడ్డికి ఏదైనా జరిగితే హోం మంత్రి అనితతోపాటు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి సుమారు 30 మంది పోలీసులు పులివెందుల్లోని తమ నివాసానికి వచ్చి.. తన భర్తను బలవంతంగా తీసుకు వెళ్లారని ఆమె తెలిపారు.

ఏ కేసుపై ఆయన్ని తీసుకు వెళ్తున్నారంటూ తాను ప్రశ్నించినా.. పోలీసులను నుంచి సమాధానం మాత్రం రాలేదని ఆమె చెప్పారు. అయితే తన భర్తను అదుపులోకి తీసుకున్నారనే విషయంపై కడప వచ్చి పోలీస్ ఉన్నతాధికారులను ప్రశ్నిస్తే.. డ్రామాలాడుతున్నారా? అంటూ తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కల్యాణి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నేపథ్యంలో తన భర్తకు ఏదైనా జరిగితే.. అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో వర్రా రవీందర్ రెడ్డి.. వైసీపీ సోషల్ మీడియాలో కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ మహిళా నాయకురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరకర పోస్ట్‌లు పెట్టారు. అలాగే వైఎస్ ఫ్యామిలీలోని ఓ వర్గం అంటే.. వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిలతోపాటు వైఎస్ సునీతలే లక్ష్యంగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు సైతం చేశారీ వర్రా రవీందర్ రెడ్డి.

ఈ నేపథ్యంలో ఆయా పోస్ట్‌లపై గతంలోనే ఫిర్యాదులు అందాయి. దాంతో గత రాత్రి వర్రా రవీందర్ రెడ్డిని కడప చిన్న చౌక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అతడి పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చి ప్రశ్నించారు. అనంతరం అతడికి 41 ఏ కింద నోటీసులు ఇచ్చి వదిలి వేశారు.

అయితే అతడిపై ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోలీస్ కేసులు నమోదు అయ్యాయి. అందులోభాగంగా ప్రొద్దుటూరు పోలీసులు అతడిని అరెస్ట్ చేసేందుకు అక్కడికి వచ్చారు. ఆ విషయం తెలియని కడప చిన్న చౌక్ పోలీసులు అతడిని పంపించేశారు. దీంతో ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందింది. దీంతో ఈ వ్యవహారంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఉన్నతాధికారులు భావించారు.

ఆ క్రమంలో కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతోపాటు కడప నగరంలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సీఐపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఆదేశాల మేరకే వర్రా రవీందర్ రెడ్డిని పోలీసులు విడిచి పెట్టారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందిందింది. దీనిని ప్రభుత్వానికి నివేదించింది. దాంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వం మారిన ఇంకా గత ప్రభుత్వ పెద్దల మాటలు పోలీసులు తూ చా పాటిస్తున్నారంటూ.. అందుకే వారిపై ఈ వేటు వేసినట్లు ఓ చర్చ సైతం సాగుతుంది.

# చంచల్‌గూడ జైలు నుంచి భాను కిరణ్ విడుదల

**హైదరాబాద్, నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్ :** మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదలయ్యాడు. దాదాపు 12 ఏళ్ల తర్వాత భాను కిరణ్ చంచల్‌గూడా జైలు నుంచి విడుదలై బయటకు వచ్చాడు. సూరి హత్య కేసులో 12 ఏళ్ల పాటు జైలులో ఉన్న భానుకు ఇటీవల న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీంతో కాసేపటి క్రితమే ఆయన జైలు నుంచి రిలీజ్ అయ్యాడు.

కాగా.. మద్దెల చెరువు సూరి హత్య కేసులో నిందితుడు భాను కిరణ్‌కు బెయిల్ లభించిన విషయం తెలిసిందే. సీఐడీ ఆమ్స్ ఆక్ట్ కేసులో నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సూరి మర్డర్ కేసులో న్యాయస్థానం జీవిత ఖైదు విధించగా.. 12 సంవత్సరాలుగా భానుకిరణ్ చంచల్ గూడ జైలులోనే ఉంటున్నారు. గత 12 ఏళ్లుగా జైలులోనే ఉన్నానని తనకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా భాను కిరణ్ సుప్రీం కోర్టు, హైకోర్టును ఆశ్రయించాడు. అయితే బెయిల్‌పై స్థానిక కోర్టులో తేల్చుకోవాలని సుప్రీం న్యాయస్థానం తెలిపింది. ఈనెల 11న ఈ కేసు (జీవిత ఖైదు) కూడా విచారణకు రానుంది.

2011 సంవత్సరంలో జరిగిన మద్దెల చెరువు సూరి హత్య కేసులో భాను కిరణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. 2018 డిసెంబర్‌లో ఆయనకు నాంపల్లి కోర్టు శిక్ష ఖరారు చేసింది. 2011 జనవరి 4న మద్దెల చెరువు సూరిని హత్య చేశాడు. అప్పట్లో ఈ వార్త పెను సంచలనంగా మారింది. దివంగత నేత, టీడీపీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి నిందితుడు. జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్ నవోదయ కాలనీలో సూరిని భాను కిరణ్ కాల్చిచంపాడు.

పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు. తన కుటుంబంలో ఉన్న అందరినీ హత్య చేశాడనే కోపంతో పరిటాల రవిని 2005లో సూరి కాల్చి చంపాడు. ఆపై పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఇక పరిటాల రవిని హత్య చేసిన కేసులో జైలు జీవితం గడిపి బెయిల్ మీద బయటకు వచ్చిన సూరిని 2011 జనవరి 4న భాను కిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసును విచారించిన నాంపల్లి కోర్టు 2018లో భాను కిరణ్‌కు జీవిత ఖైదు విధించింది. దీంతో అప్పటి నుంచి భాను కిరణ్ చంచల్‌గూడ జైలులోనే ఉన్నాడు. అయితే తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా నాంపల్లి కోర్టులో భాను పిటిషన్ వేయగా.. విచారణ జరిపిన కోర్టు సీఐడీ ఆర్మ్స్ యాక్ట్ కేసులో భాను కిరణ్‌కు బెయిల్‌ను మంజూరు చేసింది.



## భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నివాసంపై ఐటీ దాడులు



**భీమవరం, నవంబర్ 06 పల్లె వెలుగు న్యూస్ :** భీమవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు గ్రంధి శ్రీనివాస్ నివాసంపై ఐటీ శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల సమయంలో ఆయన నివాసంలో లేరు. దీంతో గ్రంధి శ్రీనివాస్ ఎక్కడంటూ.. ఆయన కుటుంబ సభ్యులను ఐటీ శాఖ అధికారులు ఆరా తీశారు. ఉదయమే గ్రంధి శ్రీనివాస్ హైదరాబాద్‌కు కారులో బయలు దేరారని తెలిపారు.

నివాసంలోని పలు గదులతోపాటు కార్యాలయంలో తనిఖీలు చేపట్టాలని.. ఈ నేపథ్యంలో వెంటనే భీమవరం తిరిగి రావాలని ఆయనకు ఐటీ శాఖ అధికారులు ఫోన్‌లో సూచించారు. దీంతో మార్గ మధ్య నుంచి స్వస్థలానికి శ్రీనివాస్ తిరుగు ప్రయాణమయ్యారు. ఆ క్రమంలో భీమవరంలోని తన నివాసానికి గ్రంధి శ్రీనివాస్ చేరుకున్నారు. ఇక ఐటీ దాడుల విషయం తెలుసుకుని అనుచర గణం భారీగా శ్రీనివాస్ నివాసానికి తరలి వస్తుంది.

2019 అసెంబ్లీ ఎన్నికల్లో భీమవరం నుంచి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బరిలో నిలిచారు. ఆయనపై వైసీపీ అభ్యర్థిగా గ్రంధి శ్రీనివాస్‌ను బరిలో నిలిపారు. ఈ ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. అంతేకాదు పవన్ కల్యాణ్ ఓడించి.. గ్రంధి శ్రీనివాస్ వార్తల్లో నిలిచారు. ఈ ఎన్నికల్లో పవన్ కల్యాణ్.. భీమవరంతోపాటు గాజువాక నుంచి పోటీ చేశారు. ఈ రెండు చోట్ల నుంచి ఆయన ఓటమి పాలయ్యారు. ఇక 2024 ఎన్నికల్లో భీమవరం నుంచి బరిలో దిగిన గ్రంధి శ్రీనివాస్.. కూటమి అభ్యర్థి పులివర్తి రామాంజనేయులు చేతిలో ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను వైసీపీ కేవలం 11 స్థానాలను మాత్రమే గెలుచుకుంది. దీంతో ప్రతిపక్షా హోదా సైతం ఆ పార్టీకి దక్కక పోవడం గమనార్హం. మరోవైపు ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి పార్టీ కార్యక్రమాలను గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పలు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. దీంతో వారిపై ఐటీ శాఖ దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఆ క్రమంలో గ్రంధి శ్రీనివాస్ నివాసంపై దాడులు చేశారు. అందులోభాగంగా ఆయన నివాసంతోపాటు కార్యాలయంపై ఏక కాలంలో ఐటీ శాఖ అధికారులు దాడులు చేశారు. అయితే శ్రీనివాస్ నివాసంలో ఐటీ సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

## తీన్మార్ మల్లన్నకు స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్, నవంబర్ 06: పల్లె వెలుగు న్యూస్** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యవహార శైలితోపాటు ఆయన చేస్తున్న వ్యాఖ్యలపై ఆ పార్టీలోని పలువురు కీలక నేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేష్ల చైర్మన్లు బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న వెనుక ఎవరున్నారో తమకు తెలుసునన్నారు. మల్లన్న వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నారని వారు ఆరోపించారు.

**పార్టీకి ద్రోహం చేస్తున్నాడు..**

కొందరితో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీకి మల్లన్న అన్యాయం చేస్తున్నాడని వారు మండిపడ్డారు. ఏదో ఆశించి అది కాకపోయే సరికి మల్లన్న ఇదంతా చేస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల గురించి మాట్లాడడానికి మల్లన్న ఎవరు? అని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. మల్లన్న తమకు నాయకుడు కావాలని ప్రయత్నం చేస్తున్నాడంటూ అతడిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా మైలేజ్ కోసమే మల్లన్న ఈ విధంగా చేస్తున్నాడని పేర్కొన్నారు.

**బీసీలు చెప్పుతో కొడతారు..**

మల్లన్న బీసీలకు నాయకుడు కాదని వారు స్పష్టం చేశారు. బీసీలకు అన్యాయం జరిగితే తాము ఊరుకుంటామా అని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రశ్నించారు. సరైన సమయంలో మల్లన్నపై చర్యలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. మీరు మాట్లాడేది తప్పు అంటూ తీన్మార్ మల్లన్నకు ఈ సందర్భంగా వారు హితవు పలికారు. ఈ తరహా వ్యాఖ్యలు మానుకోకుంటే.. మల్లన్నను బీసీలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు. రాజ్యాధికారంలో వాటా కోసం తాము సైతం కొట్లాడుతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

**మిర్యాలగూడ సభలో..**

నవంబర్ 03వ తేదీ. అంటే ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడలో బీసీ గర్జన సభ నిర్వహించారు. ఈ సభలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని మంత్రులను లక్ష్యంగా చేసుకుని ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ క్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అన్ని కోట్ల రూపాయిల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్నారంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు.

**చివరి ఓసీ సీఎం, ఓసీ ఎమ్మెల్యే..**

అలాగే రాష్ట్రానికి ఓసీ సీఎం రేవంత్ రెడ్డి.. అదే విధంగా మిర్యాలగూడకు ఓసీ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఇదే ఆఖరంటూ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అందుకు సంబంధించిన తీన్మార్ మల్లన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.. అవుతుంది. దీంతో తీన్మార్ వ్యాఖ్యలపై అధికార కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు నిప్పులు చెరుగుతున్నారు. ఎన్నికల ముందు తీన్మార్ మల్లన్న పార్టీలోకి వచ్చారని.. అనంతరం ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించామని ఆ పార్టీ నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

**మల్లన్న వెనుక ఆ పార్టీ నేతలు..**

అలాంటి తీన్మార్ మల్లన్న.. పదవి ఇచ్చిన పార్టీపైనే విమర్శలు గుప్పించడం ఏ మాత్రం సంస్కారం కాదనే అభిప్రాయం అయితే అధికార పార్టీలోని పలువురు నేతలు నుంచి వస్తుంది. మరోవైపు తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు తెలంగాణలోని పలువురు బీజేపీ పెద్దలు తీన్మార్ మల్లన్న వెనుకు ఉండి ఈ కథ నడిపిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## ‘బాటిల్ రాధ’గా వస్తోన్న.. ‘జోకర్’ గురు సోమసుందరం



ప్రముఖ దర్శకుడు పా.రంజిత తన సొంత సంస్థ నీలం ప్రొడక్షన్ పతాకంపై నిర్మిస్తున్న కొత్త చిత్రం ‘బాటిల్ రాధ’ (%దీశ్రీీవ ఝఎష్త్రుఖ%). ఇప్పటికే రిలీజ్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా మంచి స్పందనను రాబట్టుకుంది. గత సంవత్సరం ‘జోకర్’ చిత్రం ద్వారా ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న నటుడు గురు సోమసుందరం (%+బతీబ రాశీఝంబఅఝతీఝఎ%) ఈహీరోగా నటిస్తుండగా, సంచన నటరాజన్ (%ఝఅఎష్త్రుఅఝ అఝ్తీఝయిఝఅ%), జాన్ విజయ్ (%జీశీష్త్రఅ ఎఅయిఝఎ%) తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

ఒక తాగుబోతు జీవితంలో చోటుచేసుకునే సంఘటనల సమూహారంతో కామెడీ, ఎమోషనల్, రోలర్ కోస్టర్‌గా రూపొందిస్తున్న ఈ సినిమాకు దినకరన్ శివలింగం (%ఇష్త్రఅఝఎఝతీఝఅ రాఅజఝశ్రీఅఅస్త్రుఎ%) దర్శకత్వం వహించగా కు సీన్ రోల్డన్ (%ూఝఅ =శీశ్రీఝఅ%) సంగీతం సమకూర్చారు. డిసెంబరు 20న థియేటర్లలోకి తీసుకురానున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు.

కాగా, ‘అట్టకత్తి’ చిత్రం ద్వారా కోలీవుడ్‌లో దర్శకుడిగా పరిచయమైన పా.రంజిత్ (%జూఝ.తీఝఅయత్ష్త్ర%).. ఆ తర్వాత కార్తీతో తెరకెక్కించిన ‘మద్రాస్’ సినిమాతో ఇండస్ట్రీ హిట్ కొట్టి, తన మూడో చిత్రంతోనే సూపర్‌స్టార్ రజనీకాంత్ చిత్రానికి డైరెక్ట్ చేసే గోల్డెన్ ఛాన్స్ కొట్టేశారు.అలా కోలీవుడ్‌లో తన జర్నీని కొనసాగిస్తున్న పా.రంజిత్.. నీలం ప్రొడక్షన్ అనే నిర్మాణ సంస్థ నెలకొల్పి సందేశాత్మక చిత్రాలను నిర్మిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. ఈ క్రమంలోనే 10 చిత్రాల వరకు నిర్మించిన రంజిత్ తాజాగా ఇప్పుడు ‘బాటిల్ రాధ’ (%దీశ్రీీవ ఝఎష్త్రుఖ%) చిత్రాన్ని మంచి కథాంశంతో రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.

## రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి ‘రామాయణ’.. రిలీజ్ డేట్స్ వచ్చేశాయ్





రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం ‘రామాయణ’ (%ఝఝఝఅఝ%). అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి (%చీఱవంష్త్ర అఝతీఱ%) దర్శకత్వం వహిస్తున్నాడు.

ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ (%ఝఅఎఅతీ ఝజూశీశీతీ%), సీతగా సాయి పల్లవి (%ూఝఱ ూఝశ్రీశ్రీఝజఱ%), రావణుడిగా యశ్ (%ఝంష్త్ర%), హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్ (%ూబఅఅఎ ఱవశీశ్రీ%), కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.

### ‘భీమ్లా నాయక్’ డైరెక్టర్ లాంచ్ చేసిన ‘లగ్గం టైం’ ఫస్ట్ లుక్..!

సెంచరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అనే కొత్త నిర్మాణ సంస్థ తాజాగా తమ బ్యానర్ లో రాబోతున్న ఫస్ట్ మూవీని అనౌన్స్ చేశారు. ఈ మూవీకి ‘లగ్గం టైమ్’ అనే టైటిల్ ను ప్రకటించారు. భీమ్లా నాయక్ డైరెక్టర్ సాగర్ కె. చంద్ర చేతుల మీదుగా ఫస్ట్ లుక్ పోస్టర్ ఆవిష్కరించారు.

సెంచరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అనే కొత్త నిర్మాణ సంస్థ తాజాగా తమ బ్యానర్ లో రాబోతున్న ఫస్ట్ సినిమాని అనౌన్స్ చేశారు. ఈ మూవీకి ‘లగ్గం టైమ్’ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. భీమ్లా నాయక్ డైరెక్టర్ సాగర్ కె. చంద్ర చేతుల మీదుగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ తెలిపిన సాగర్ కె చంద్ర.. ఈ చిత్రం ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు. వివాహం నేపథ్యంలో సాగే ఈ మూవీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే ఓ మంచి కథతో రానుందని.. ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి ఎంజాయ్ చేసే సినిమాలా దీనిని తీస్తున్నామని మేకర్స్ వెల్లడించారు. రాజేష్ మేరు, నవ్య చిత్యాల మెయిన్ లీడ్స్ లో నటిస్తుండగా నెల్లూరు సుధర్శన్, ప్రీతి సుందర్, ప్రణీత్ రెడ్డి.. పలువురు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.




## తెలుగు ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు..

### నటి కస్తూరి అరెస్ట్‌కు రంగం సిద్ధం



బ్రాహ్మణులూ.. తమిళులు కాదని వాదన. అయితే ఈ వాదనలను విమర్శిస్తూ నటి కస్తూరి.. “రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన వారే తెలుగు వారు. 300 ఏళ్ల క్రితం ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు ఇప్పుడు తమది తమిళ జాతి అంటుంటే, మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ” మాట్లాడారు.

రాజుల అంతఃపురంలో చెలికత్తెలుగా పని చేయడానికి తెలుగు వారు ఇక్కడికి వచ్చి తమిళులుగా చలామణి అయ్యారని ఇటీవల తెలుగు ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేసి దుమారం రేపిన నటి, బీజేపీ నేత కస్తూరి ఆరెస్టుకు రంగం సిద్ధమైంది. ఆ కామెంట్లపై తీవ్రంగా ఆగ్రహించిన తెలుగు సంఘాలు, తెలుగు నేతలు తమిళనాడులోని పలు జిల్లాల్లో ఫిర్యాదు చేశారు. దీంతో నటి కస్తూరిని ఏ సమయంలోనైనా అరెస్ట్ చేసేందుకు పోలీసులు రెడీ అయ్యారు.

తమిళనాడు రాజకీయాల్లో ద్రావిడ సిద్ధాంతాల ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ సిద్ధాంతం ప్రకారం అలాగే “ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజు పడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండటంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని” కస్తూరి వ్యాఖ్యలు చేసింది.

ఆమె మాటలతో తెలుగు వారితో పాటు తమిళనాడు ప్రజలు కూడా ఊగిపోతున్నారు. సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో ట్రోలింగ్ మొదలు పెట్టడం, తెలుగు వారి నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంతో కస్తూరి వెంటనే కాళ్ల బేరానికి వచ్చి క్షమాపణలు చెప్పడంతో పాటు తన వ్యాఖ్యలకు వివరణ ఇచచ్ఏ ప్రయత్నం చేసింది. పైగా తెలుగు మీడియాను, తెలుగు ప్రజలను రిక్వెస్ట్ చేస్తూ వరుస ట్వీట్లు పెట్టారు.హైదరాబాదులో ప్రెస్మీట్ పెట్టి తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని అనుకున్నప్పటికీ తాజా పరిణామాలతో ఆ నిర్ణయాన్ని విరమించుకుంది. ఈ నేపథ్యంలో కస్తూరి కోసం తమిళనాడు సీఐడీ పోలీసులు సెర్చింగ్ చేస్తున్నారు.

నటి ‘కస్తూరి’ తెలుగు వారిపై చేసిన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన ‘%శ%’ ఖాతా ద్వారా వరుస పోస్టులు చేశారు. “ ఏపీ, తెలంగాణ ప్రజలారా.. డీఎంకే పార్టీ వక్రీకరించిన నా స్పీచ్ ని నమ్మకండి, నాకు తెలుగు ప్రజలంటే ఎంతో ప్రేమ, గౌరవం” అన్నారు. మరొక ట్వీట్ చేస్తూ.. ష నా మెట్టిల్లు తెలుగు, నా ఫ్యామిలీ తెలుగు అని తెలియక కొంతమంది ఇడియట్స్ కామెడీ చేస్తున్నారు. కొంతమంది యాంటీ హిందువులు తమ అబద్దాలతో సనాతన లీడర్లైనా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, రేవంత్ రెడ్డిలను ట్యాగ్ చేసి ఎం చేయగలరు” అన్నారు. ఇక మూడో ట్వీట్ లో “ తమిళుల మధ్య విభజన ద్వేషపూరిత రాజకీయాలు సృష్టిస్తున్న కొందరు మోసపూరిత ద్రావిడ నాయకులు తమ ద్వంద వైఖరితో నేను తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడాను అంటూ ఫేక్ న్యూస్ ట్రెండ్ చేస్తున్నారు” అంటూ రాసుకొచ్చారు. ఏదిఏమైనప్పటికీ ఆమె ఒరిజినల్ స్పీచ్ ని పెద్దగా వక్రీకరించనట్లు ఎం కనపడటం లేదని చాలా మంది తెలుగు ప్రజలు ఆమెపై ఫైర్ అవుతున్నారు. తెలుగు వాళ్ళకి తోడుగా మరికొందరు తమిళులు మద్దతు తెలుపుతున్నారు.

## ప్రభాస్ ఫ్యాన్స్‌కి ఎపిక్ సర్ప్రైజ్.




స్పిరిట్ సినిమా షూట్ జరిగేది ఎప్పుడో అని.. ఫ్యాన్స్‌తోపాటు సినీ ఎక్స్‌పర్ట్స్ అనుకున్నారు. అయితే అందరికి దిమ్మతిరిగే అప్డేట్ ఇచ్చారు నిర్మాత భూషణ్ కుమార్. ఈ న్యూస్ విని ప్రభాస్ ఫ్యాన్స్ ఎగిరి గంతేస్తున్నారు.. ఇంతకీ ఆ ఎపిక్ అప్డేట్ ఏంటంటే.. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా (%ఝఅనవవజూ =వఎఎఎ ఝఅస్త్రుఝ%), రెబల్ స్టార్ ప్రభాస్ (%ూతీఝఎష్త్రుం%)తో భారీ బడ్జెట్‌లో తెరకెక్కిస్తున్న చిత్రం ‘స్పిరిట్’ ప్రస్తుతం ప్రభాస్ మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ‘ది రాజా సాబ్’, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ‘సలార్ 2’, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్పిరిట్ సినిమా షూట్ జరిగేది ఎప్పుడో అని.. ఫ్యాన్స్‌తోపాటు సినీ ఎక్స్‌పర్ట్స్ అనుకున్నారు. అయితే అందరికి దిమ్మతిరిగే అప్డేట్ ఇచ్చారు నిర్మాత భూషణ్ కుమార్. ఈ న్యూస్ విని ప్రభాస్ ఫ్యాన్స్ ఎగిరి గంతేస్తున్నారు.. ఇంతకీ ఆ ఎపిక్ అప్డేట్ ఏంటంటే..

ఈ సినిమాలో ప్రభాస్ ఫస్ట్ టైమ్ పోలీసుగా కనిపించనున్నాడు. క్యారెక్టర్ మేక్ ఓవర్‌కి కూడా సమయం పడుతుంది. ‘ది రాజా సాబ్’, ‘సలార్ 2’, హను రాఘవపూడి సినిమాల్లో బిజీగా ఉన్న ప్రభాస్ ‘స్పిరిట్’ మూవీ స్టార్ట్ చేసేది, ఏ 2026, 2027లోనో అనుకున్నారంతా. కానీ.. మూవీ ప్రొడ్యూసర్ భూషణ్ కుమార్ ఈ సినిమా షూటింగ్ 2024, డిసెంబర్‌లోనే ప్రారంభం అని చెప్పడంతో అంత షాక్ అయ్యారు. ఫ్యాన్స్ ఎన్నో అంచనాలు పెట్టుకున్న ఈ సినిమా ఇంత తొందరగా ప్రారంభం కానుండటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. మరోవైపు ఈ సినిమా మ్యూజిక్ సెటింగ్స్‌ని సందీప్.. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో కలిసి ఎప్పుడో ప్రారంభించారు. ఇక ఈ ఏడాది ఏప్రిల్ 10న రాజాసాబ్ గ్రాండ్ రిలీజ్ ఉండటంతో డైరెక్టర్ మారుతి నాన్ స్టాప్‌గా షూటింగ్ కొనసాగిస్తున్నారు. అయితే ఈ షూట్‌లో ప్రభాస్ లేడు. హీరోలేని ఇతర సీన్లని షూట్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హను రాఘవపూడి ‘ఫౌజి’ షూటింగ్ లో బిజీగా గడుపుతున్నారు. అయితే హీరో లేకుండా షూటింగ్ చేయడం టైమ్ సేవింగ్ పనే అయినా.. ఈ మధ్య కాలంలో వస్తున్న స్టార్ హీరోస్ మూవీలలో హీరో లేని సీన్లు ఎన్ని ఉంటాయో అంటూ చిన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఏది ఏమైనా ఈ ట్రెండ్ నిర్మాతకి, దర్శకుడికి కలిసొచ్చే అంశమే.

## నభా నటేష్ స్టైలిష్ లుక్స్.. మైండ్ బ్లోయింగ్ అంతే..!



ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో హాట్ ఫోజులిస్తూ దిగిన ఫొటోలను తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది.




## సాయి పల్లవికి కొత్త బిరుదు ఇచ్చిన నాగ చైతన్య..

‘తండేల్’ మూవీ రిలీజ్ డేట్ ప్రెస్ మీట్ లో నిర్మాత బన్నీ వాసు.. ‘అమరన్’ సక్సెస్ గురించి చెప్తూ సాయి పల్లవి ‘క్వీన్ ఆఫ్ బాక్సాఫీసెస్’ అని తనకు ఒకరు చెప్పారు అని తెలిపాడు. ఆ తర్వాత నాగచైతన్య కూడా సాయి పల్లవిని ‘క్వీన్ ఆఫ్ బాక్సాఫీసెస్’ అని అన్నాడు.

మలయాళ హీరోయిన్ సాయి పల్లవికి టాలీవుడ్ లో ఎలాంటి క్రేజ్ ఉందో తెలిసిందే. ‘ఫిదా’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈమె.. చాలా తక్కువ సినిమాలతోనే స్టార్ హీరోయిన్ గా పాపులారిటీ సంపాదించుకుంది. మన ఇండస్ట్రీలో సాయి పల్లవికి ఇప్పటికే రెండు బిరుదులు ఉన్నాయి. ఫ్యాన్స్ ఏమో న్యాచురల్ బ్యూటీ అని, ఇండస్ట్రీకి చెందిన వాళ్ళు లేడి పవర్ స్టార్ అనే ట్యాగ్స్ ఇచ్చారు.



### క్వీన్ ఆఫ్ బాక్సాఫీసెస్..

ఇక తాజాగా అక్కినేని హీరో మాత్రం సాయి పల్లవికి మరో కొత్త ట్యాగ్ ఇచ్చాడు. నిన్న ‘తండేల్’ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ ప్రెస్ మెట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రెస్ మీట్ లో నిర్మాత బన్నీ వాసు.. ‘అమరన్’ సక్సెస్ గురించి చెప్తూ సాయి పల్లవి ‘క్వీన్ ఆఫ్ బాక్సాఫీసెస్’ అని తనకు ఒకరు చెప్పారు అని తెలిపాడు. ఆ తర్వాత నాగచైతన్య కూడా సాయి పల్లవిని ‘క్వీన్ ఆఫ్ బాక్సాఫీసెస్’ అని అన్నాడు.

దీంతో ఫ్యాన్స్.. ‘క్వీన్ ఆఫ్ బాక్సాఫీసెస్’ అనే ట్యాగ్ ను సాయి పల్లవికి జత చేస్తూ సోషల్ మీడియా మొత్తం వైరల్ చేస్తున్నారు. ఈ కొత్త ట్యాగ్ సాయి పల్లవికి సరిగ్గా సూట్ అవుతుందని నెట్టింట పోస్టులు పెట్టి మరీ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా సాయి పల్లవి ఇటీవల ‘అమరన్’ సినిమాలో తన నటనతో అందర్నీ కన్నీళ్లు పెట్టించింది. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఏకంగా రూ.150 కోట్లు కలెక్ట్ చేసి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక తెలుగులో లాంగ్ గ్యాప్ అనంతరం ‘తండేల్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది సాయి పల్లవి. నాగ చైతన్య హీరోగా నటిస్తున్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.